## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:20 | మంగళవారం అక్టోబర్ 06, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఏడాదిన్నరలోపు సర్వే పూర్తి..

## ప్రతి భూమికి భూధార్ నంబర్.. భూదార్ పేరుతో పాస్ పుస్తకాలు





- ఏడాదిన్నరలో భూ సర్వే పూర్తి: మంత్రి పొంగులేటి.
- ప్రతి భూమికి ఎల్‌పీఎం నంబర్ కేటాయింపు.
- 'భూదార్' పేరుతో పాస్ పుస్తకాలు.
- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం.
- గిరిజన, గిరిజనేతర భూ సమస్యలపై ప్రత్యేక కమిటీ.
- రాష్ట్రంలో 73 వేల గుడిసెలు గుర్తింపు.
- అర్హులకు రెండో విడతలో ఇళ్ల మంజూరు.
- దసరా నాటికి మరో 2 లక్షల ఇళ్ల పూర్తి లక్ష్యం.

ఆదిలాబాద్: రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో భూ సర్వేను చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.రెవెన్యూ, సర్వే, హౌసింగ్, రిజిస్ట్రేషన్ శాఖల పనితీరుపై సమీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు 120 ఏళ్ల క్రితం రాష్ట్రంలో భూ సర్వే జరిగిందని, ప్రస్తుతం మళ్లీ మూడు విడతల్లో భూ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.

2లో

## మరో అయిదు కూనల జననం..

### భారత్‌లో 60కి పెరిగిన చీతాల సంఖ్య



2లో..

- కునో పార్కులో చీతా KGP21 ఐదు కూనలకు జన్మనిచ్చింది.
- భారత్‌లో మొత్తం చీతాల సంఖ్య 60కి చేరింది.
- ఇందులో 41 చీతాలు భారత్‌లోనే జన్మించాయి.
- KGP21 భారత్‌లో పుట్టి కూనలకు జన్మనిచ్చిన మూడో చీతా.



2లో..

## బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి: రాహుల్

ప్రశ్నించే మహిళలను చూసి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. మహిళలను అణచివేసే ధోరణి దిల్లీలో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. దిల్లీ పోలీసులు ఇటీవల మహిళలపై దాడులు, దురుసు ప్రవర్తనకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. బాధితులకు న్యాయం చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.



2లో..

## పేపర్ రిపోర్ట్ ఆధారంగా సీఈసీపై ఆదేశాలివ్వలేం: సుప్రీంకోర్టు

'సర్' అంశంపై ఎన్నికల కమిషన్ లో విభేదాలు ఏర్పడ్డాయంటూ వచ్చిన వార్తలపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## సింగరేణిని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది: కవిత




2లో..

## అమెరికాలో సుప్రియ మృతిపై మంత్రి

# పొంగులేటి తీవ్ర విచారం

### అమెరికా రోడ్డు ప్రమాదంలో సుప్రియ మృతి.

- సుప్రియ మృతిపై మంత్రి పొంగులేటి విచారం.
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.
- మృతదేహాన్ని త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు.
- సీఎం రేవంత్ దృష్టికి విషయం తీసుకెళ్లిన మంత్రి.
- కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు.
- భారత రాయబార కార్యాలయంతో ఎంపీ సంప్రదింపులు.



ఏదులాపురం: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన దారం సుప్రియ (30) మృతి పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మరణ వార్త గురించి తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుప్రియ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

2లో..



## గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: సీఎం చంద్రబాబు

- గత ప్రభుత్వ విధ్వంసంతో పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: చంద్రబాబు.
- గోదావరి-కృష్ణా నదుల అనుసంధానమే లక్ష్యం.
- గోదావరి-కావేరి అనుసంధానంతో రాయలసీమకు నీటి సమస్య ఉండదని వెల్లడి.
- రెండేళ్లలో రూ.30 వేల కోట్లతో 90 లక్షల కుటుంబాలకు తాగునీరు.
- గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని హామీ.
- రాయలసీమ అభివృద్ధికి రెండేళ్లలో రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి.
- వివేకా హత్య కేసుపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్.
- ఉచిత ఇసుక ప్రజల హక్కు.. అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరిక.

మిగతాది 2లో

## AI ఇంటర్వ్యూలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: లోకేశ్



- 2029 నాటికి అన్ని పాఠశాలలు 4-స్టార్ స్థాయికి: లోకేశ్.
- కనీసం 1,000 స్కూళ్లు 5-స్టార్ స్థాయికి అభివృద్ధి.
- 7 వేల హైస్కూళ్లలో కంప్యూటర్, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు.
- ఈ ఏడాది 5 లక్షల మందికి నైపుణ్య శిక్షణ.
- నిరుద్యోగ యువతను స్కిల్ పోర్టల్‌లోకి తీసుకురావాలి.

మిగతాది 2లో

## సింగరేణి కార్మికులకు రూ.1,10,250



మిగతాది 2లో

# సంపాదకీయం

## బాధాసర్పదష్టుల సాహితీ బంధువు

"ఆ కూలిన ఇంటిలో ఏడుస్తున్నదెవరు? ఆమెకేమైంది?" అని అడిగాడు ఉపాధ్యాయుడు అఘోరనాథుడు. అందుకు తరగతిలో ఒక 11 ఏళ్ళ బాలుడు సమాధానమిస్తూ, "ఆమె ఒక పేదరాలు. ఇళ్లలో పాచిపని చేస్తూ గుడ్డి భర్తను చూసుకునేది. నిన్న రాత్రి ఆ భర్త పోయాడు. ఒంటరిదైపోయింది. అందువల్ల కుమిలి కుమిలి ఏడుస్తూ ఉంది. వీరు గొప్పింటి వారిలాగా దుఃఖాన్ని బిగ్గరగా ప్రదర్శించరు మాస్టర్ ముషాయ్!" అంటూ వయస్సుకు మించిన అనుభవజ్ఞునిలా, దుఃఖ నిర్వచనం చేశాడు. అప్పుడు అఘోరనాథుడు మనస్సులో "దుఃఖపు భిన్న రూపాల్ని గమనించగలిగిన ఈ బుడతడు పెద్దవాడయ్యాక మానవ మనస్తత్వ పరిశీలనలో ప్రసిద్ధికెక్కుతాడు" అని అనుకున్నాడు. బెంగాలీ సాహిత్య వినీలాకాశంలో చల్లని పున్నమి చంద్రునిలా భాసిల్లి, బాధిత హృదయాల కన్నీటి గాథలను కరుణ రసాత్మకంగా చిత్రీకరించిన శరత్ చంద్ర ఛటర్జీయే ఆ బాలుడు. ఒక్క బెంగాలీలనే కాక అన్ని దేశ భాషల పాఠక జన హృదయాలను కదిలించి, ద్రవింపజేసి మహా రచయితగా నీరాజనాలందుకున్నాడు. శరత్ తన కథల్లో జీవితపు అనేక విషయాలతోపాటు నైతిక మాతృత్వం అనే ఉన్నత భావనకు హృద్యంగా జీవం పోశాడు. స్త్రీ జీవితం సార్థకం, పరిపూర్ణం అయ్యేది సొంత బిడ్డలను కని, మాతృత్వాన్ని అనుభవించడమని చాలామంది భావిస్తారు. ఎంతోమంది స్త్రీలు కూడా అలానే ఆలోచించే మనోధర్మానికి భిన్నంగా శరత్ తన రచనల్లో మాతృత్వం అనేది రక్తసంబంధానికి మాత్రమే పరిమితమైనది కాదు, ఎవరైతే పేగుబంధంలేని ఇతరుల పిల్లలపై కూడా మమత, ప్రేమ, అప్యాయతలను కురిపిస్తారో వారు నిజమైన మాతృత్వపు మధురిమలను ఆస్వాదిస్తారని చెబుతాడు. ఇలాంటి మాతృత్వం నుండి పెల్లుబికే మమకారం స్వార్థం నుండి జనించినది కాదు. దీని వెనుక మంచీచెడుల, న్యాయాన్యాయాల స్పృహ ఉంటుంది. ఒకోసారి మనుష్యుల మధ్య భావోద్వేగాలు చెలరేగి, వివేకాన్ని కోల్పోయి, పరుషంగా మాట్లాడడం, అనుచితంగా ప్రవర్తించడం జరుగుతుంది. అది కొన్ని సందర్భాలలో తీవ్ర పర్యవసానాలకు దారితీస్తుంది. శరత్

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే సీటు యాదవులకు కేటాయించాలి

### తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



జన సముద్రం న్యూస్
।నల్లగొండ।నాంపల్లి। అక్టోబర్ 5

ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని జాతీయ యాదవుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేకల వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో యాదవులకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన సమర్థవంతమైన నాయకుడికి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కల్పించాలని ఆయన కోరారుయాదవులు రాష్ట్రంలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా కీలకమైన వర్గంగా ఉన్నారని మేకల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న యాదవ నాయకులు కార్యకర్తలకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు యాదవ సామాజిక వర్గం యొక్క జనాభా రాజకీయ ప్రాధాన్యతను గుర్తించి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికి గణనీయమైన ఆదరణ ప్రజాబలం ఉందని ఈ నేపథ్యంలో యాదవులకు ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే సామాజిక న్యాయానికి మరింత బలం చేకూరుతుందని ఆయన అన్నారు. యాదవ సమాజం ఐక్యంగా ఉండి తమ హక్కులు రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు సాగాలని మేకల వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ మంత్రి సీనియర్ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి మేకల వెంకటేష్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు ప్రజా జీవితంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా యాదవ సామాజిక వర్గానికి రాజకీయంగా గుర్తింపు తీసుకురావడంలో సమాజం తరపున తన గొంతును బలంగా వినిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరింత ఉన్నతమైన రాజకీయ పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని మేకల వెంకటేష్ యాదవ్ ఆకాంక్షించారు. ఆయన జన్మదినం సందర్భంగా యాదవ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. యాదవ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ద్వారా విద్య ఉద్యోగాలు ఉపాధి సామాజిక అభివృద్ధి వంటి అనేక అంశాలపై మరింత బలంగా పోరాడే అవకాశం ఉంటుందని మేకల వెంకటేష్ యాదవ్ అన్నారు. యాదవ యువత రాజకీయాల్లోకి రావాలని ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఖైరతాబాద్ ఎమ్మెల్యే సీటును యాదవులకు కేటాయించే అంశంపై అన్ని రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించి యాదవ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని మేకల వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు

## ఏడాదిన్నరలోపు సర్వే పూర్తి..

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం మొదటి విడత సర్వే కొనసాగుతోందన్నారు.

భూ సర్వే కీలకమైన అంశమని, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం సర్వేను చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఏడాదిన్నరలోపు భూ సర్వేను పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. సర్వే అనంతరం ప్రతి భూమికి ఎల్‌పీఎం నంబర్ కేటాయించి, 'భూదార్' పేరుతో పాస్ పుస్తకాలు అందించే ప్రక్రియ చేపడతామని చెప్పారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులు, గిరిజనేతరులకు సంబంధించిన భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను మందలించినట్లు తెలిపారు.

### రెండో విడతలో ఇళ్లు

రాష్ట్రంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలపై నిర్వహించిన పరిశీలనలో సుమారు 73 వేల ఇళ్లు/గుడిసెలు ఉన్నట్లు గుర్తించామని మంత్రి తెలిపారు. వీటిలో అర్హులైన వారికి రెండో విడతలో ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లను అందించినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే దసరా నాటికి మరో 2 లక్షల ఇళ్లను పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరో రెండు విడతల్లో ఇళ్లను మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ప్రొద్దుటూరు: గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు (జష్ఘుఅంతీుఝుఎబ) అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తామని.. ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0- అమరజీవి జలధార' పథకానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాట్లాడారు.

గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు

"గోదావరి-కావేరి నదుల అనుసంధానం నా కోరిక. కరవు పరిస్థితుల్లో 200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు. రానున్న రెండేళ్లలో రూ.30వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు తాగునీరు ఇస్తాం. గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి. వైకాపా హయాంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. కరవు పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రచించాం. రాయలసీమ దశ, దిశ మార్చిన ప్రభుత్వం ఎన్డీయే. ఈ ప్రాంతానికి రెండేళ్లలో రూ.24వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా హయాంలో రాయలసీమకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

### అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది

వివేకా హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది. వివేకా హత్యపై జగన్ సమాధానం చెప్పాలి. మద్యం కుంభకోణంలోనూ అన్ని వేళ్లూ ఆయన వైపే చూపిస్తున్నాయి. వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి. ఉచిత ఇసుక ప్రజల హక్కు. అక్రమాలు జరిగితే ఎవరినీ వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

### కేంద్రం సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి: పవన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని మళ్లీ పొడిగించుకున్నామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. ఆగిపోయిన కార్యక్రమాన్ని కేంద్ర పెద్దలను సంప్రదించి మళ్లీ పనులు చేసుకుంటున్నామని చెప్పారు. వైకాపా హయాంలో రూ.2700 కోట్లే ఖర్చు చేసి ఏ ప్రాజెక్టూ పూర్తిచేయలేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నీటి కొరత లేని ఉమ్మడి గోదావరిలోనూ రూ.6వేలకోట్లతో జేజేఎం పనులు చేపడతున్నామని వివరించారు. తాగునీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్ నిర్వహణ చాలా కీలకమన్నారు. వైకాపా హయాంలో నీటి నిర్వహణ సక్రమంగా జరగక చాలా ఫిల్టర్ బెడ్‌లు దెబ్బతిన్నాయని పవన్ చెప్పారు.

## AI ఇంటర్వ్యూలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2029నాటికి అన్ని పాఠశాలలను 4-స్టార్ స్థాయికి తీసుకెళ్లాలని చెప్పారు. కనీసం వెయ్యి స్కూళ్లను 5-స్టార్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. ఈ ఏడాది జీరో స్టార్ పాఠశాలలను వన్ స్టార్‌కు అప్‌గ్రేడ్ చేయాలని, ఏడాదిలోగా వన్ స్టార్ పాఠశాలలను 2 స్టార్‌కు చేర్చాలని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మంత్రి లోకేశ్ సోమవారం సమీక్ష నిర్వహించారు.

"ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. మౌలిక సదుపాయాల పురోగతికి డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలి. రాష్ట్రంలోని 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయి కంప్యూటర్ ల్యాబ్‌లు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలి. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా ఈ ఏడాది 5 లక్షల మందికి శిక్షణ అందించేలా చర్యలు చేపట్టాలి" అని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని యువతకు సూచించారు.

రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతీయువకుడిని స్కిల్ పోర్టల్‌లోకి తీసుకురావాలని లోకేశ్ ఆదేశించారు. ఏఐ ఆధారిత ఇంటర్వ్యూల ద్వారా వారి నైపుణ్యాలను గుర్తించి ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేయాలని సూచించారు. సీడాప్, ఓంక్యాప్ ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ ఇప్పించి అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## సింగరేణిని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది: కవిత





మొదటి పేజీ తరువాయి

రెడ్‌హిల్స్: కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో కారుణ్య నియామకాలను క్రమంగా తగ్గిస్తూ సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ (టీఆర్ఎస్) కల్వకుంట్ల కవిత ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని కార్మికుల హక్కు అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో లక్డీకాపూల్ లోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా కవిత హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సింగరేణి భవన్ ముందు బైఠాయించారు. నినాదాలతో హోరెత్తించారు. సింగరేణి సీఎండీ వచ్చి తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చే వరకు కదిలే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

కవిత మాట్లాడుతూ.. సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా అనర్హులుగా (అన్‌ఫిట్) మారిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. సీఎండీ అందుబాటులో లేకపోవడంతో జీఎం గురుప్రసాద్, డీజీఎం భాస్కర్ వచ్చి నిరసనకారులతో మాట్లాడారు. న్యాయమైన హక్కులను యాజమాన్యం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. స్పందించిన కవిత రెండు నెలల గడువు ఇస్తున్నామని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమం మరింత ఉధృతం చెస్తామన్నారు.

## మరో అయిదు కూనల జననం.. భారత్‌లో 60కి పెరిగిన చీతాల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

భారత్ చేపట్టిన 'ప్రాజెక్ట్ చీతా'లో మరో ముందడుగు. మన దేశంలోనే జన్మించిన 32 నెలల చీతా . మధ్యప్రదేశ్‌లోని కునో జాతీయ పార్కులో అయిదు కూనలకు జన్మనిచ్చింది. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీంతో దేశంలో మొత్తం చీతాల సంఖ్య 60కు చేరినట్లు తెలిపారు. ఇందులో 41 చీతాలు భారత్‌లోనే జన్మించాయని చెప్పారు.

"భారత్‌లోనే పుట్టి.. కూనలకు జన్మనిచ్చిన చీతాల్లో ముఖి, కేజీపీ12 తర్వాత కేజీపీ21 మూడోది. ఈ అయిదు కూనల తండ్రి ఆఫ్రికాలోని బోట్స్‌వానాకు చెందిన మగ చీతా. దీంతో భారత్‌లోనూ బోట్స్‌వానా వంశక్రమం మొదలైంది. ప్రాజెక్టు చీతా (ాతీశీయవష్ జష్ట్రవమ్ఝుష్ట)లో భాగమైన వెటర్నరీ వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది, నిర్వాహకులకు అభినందనలు" అని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. తొలిసారి 2022 సెప్టెంబరు 17న నమీబియా నుంచి తెచ్చిన ఎనిమిది చీతాలను ప్రధాని మోదీ.. కునో నేషనల్ పార్కులో వదిలారు.

## బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి: రాహుల్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఇటీవల జర్నలిస్టులు షహీన్ ఖాన్, నఫీసా ఖాన్‌లతో జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. పోలీసులు దురుసుగా ప్రవర్తించారని జర్నలిస్టులు తనతో చెప్పి ఆవేదన వ్యక్తం చేశారని రాహుల్ తెలిపారు. కెమెరాలు లాక్కోవడంతో పాటు వారిని ఈడ్చుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. వారి ఫిర్యాదుపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని పేర్కొన్నారు.

"మహిళలు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే.. పోలీస్‌స్టేషన్‌లోనే ఇలాంటి ఘటనలు జరగడం దారుణం. రక్షించాల్సిన వారే వారికి ప్రమాదంగా మారుతున్నారు. సాకేత్ పోలీస్‌స్టేషన్‌లోని సీసీటీవీ దృశ్యాలను బహిర్గతం చేయాలి. బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి" అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద.. కేంద్ర ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఇటీవల పెద్దఎత్తున ఆందోళనలు జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మహిళా నిరసనకారులు, జర్నలిస్టులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పేపర్ రిపోర్ట్ ఆధారంగా సీఈసీపై ఆదేశాలివ్వలేం: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

ఒక వార్తాపత్రిక కథనం ఆధారంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది. మిగిలిన అధికారులకు రాజ్యాంగబద్ధంగా కేటాయించిన అధికారాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వినియోగించుకోవచ్చా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామంది. అంతకంటే ముందు ఈ వార్తలపై ఎన్నికల సంఘం స్పందనను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసింది. ఓట్ల తొలగింపు నిర్ణయాలను సీఈసీ ఏకపక్షంగా తీసుకున్నారని నిరూపిస్తే.. తదుపరి చర్యలకు ఆదేశిస్తామని పేర్కొంది.

ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. అందులో 2025 జూన్ నుంచి ఇప్పటిదాకా సర్‌లో భాగంగా... పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలగించిన 13 కోట్లకు పైగా ఓట్లపై సిట్ ద్వారా విచారణ జరపాలని పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు. సీఈసీ నిర్ణయాలను రద్దు చేయాలని కోరారు.

క్రిమినల్స్ గుండెల్లో భయం పుట్టించాలి: అత్యాచార ఘటనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

సర్ ప్రక్రియలో భాగంగా ఓట్ల తొలగింపు, చేర్పులపై గత 10 నెలల్లో 14 సార్లు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషి అభ్యంతరాలు వ్యక్తంచేశారని ఇటీవల జాతీయ మీడియాలో కథనం వెలువడింది. దీంతో సీఈసీ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, విద్యార్థి నేతలు, సామాజిక కార్యకర్తలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.

ఫారం 6లో మార్పులపై..

కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం (ఈసీ) ఉపయోగించే ఫారం 6లో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. 2025లో ఈ ఫారంలో ప్రవేశపెట్టిన అనుబంధ పత్రంపై చెలరేగిన వివాదం నేపథ్యంలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే సెప్టెంబర్ 28న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎన్నికల సంఘం ఈ వివాదంపై స్పందిస్తూ ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించినట్లు తెలపడం గమనార్హం.

## అమెరికాలో సుప్రియ మృతిపై మంత్రి పొంగులేటి తీవ్ర విచారం

మొదటి పేజీ తరువాయి

ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం సింహాద్రినగర్‌లోని సుప్రియ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారికి ధైర్యం చెప్పారు.

ఫోన్‌లో ఓదార్చిన ఎంపీ రఘురాం రెడ్డి

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి ఫోన్ చేసి మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడించగా.. బాధిత కుటుంబాన్ని ఎంపీ ఓదార్చారు. అలాగే, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అమెరికాలోని భారత రాయబార కార్యాలయ ఉన్నతాధికారులను సంప్రదించానని, వీలైనంత త్వరగా మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు రఘురాం రెడ్డి తెలిపారు.

## సింగరేణి కార్మికులకు రూ.1,10,250 చొప్పున బోనస్: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దసరా, దీపావళి పండగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి (ఖఱంష్ణుఅ =వఽఽఎ) తెలిపారు. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. సింగరేణి అనేది బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదని.. తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారమన్నారు. లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని కొనియాడారు.

"రాష్ట్ర, దేశ అభివృద్ధిలో సింగరేణి కీలక భాగస్వామి. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, భవిష్యత్తు కోసం సింగరేణి యాజమాన్యం పనిచేయాలి. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ సంస్థకు ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి. కార్మికులకు, ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు దసరా, దీపావళి పండగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# వన్ వార్డు ఎవ్రీడే సమీక్ష సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన దొడ్ల వెంకటేష్ గౌడ్

**జన సముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతి నిధి అక్టోబర్ 7**

ఆల్విన్ కాలనీ శంషిగూడ డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డు కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సి ఎం సి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి చాముండేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన 'వన్ వార్డ్ ఎవ్రీ డే' సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, శంషిగూడ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో ఉన్న సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల గురించి కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి, డి.సి చాముండేశ్వరి సీ



ఎంసీ పల అధికారులతో చర్చించడం జరిగింది.
ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో జవీజ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినదని అన్నారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని అభివృద్ధి పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు. పరిసల పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేస్తూ కాలనీలలో రోడ్లమీద గానీ, నాలాల్లో గానీ చెత్త వేయకుండా సి ఏం సి అధికారులు, కాలనీ అసోసియేషన్ వారు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో సి ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు ,కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం సమీపంలోని రిలయన్స్ గ్యాస్ ప్లాంట్ దుర్వాసనతో ప్రజలు అవస్థలు

**●ప్రజావాణిలో అధికారులకు సూరారం గ్రామస్తుల ఫిర్యాదు**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 5 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ సమీపంలోని రిలయన్స్ గ్యాస్ ప్లాంట్ ప్రాంతం నుంచి వెలువడుతున్న తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం సూరారం గ్రామానికి చెందిన పలువురు ప్రజలు ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్యాస్ దుర్వాసన కారణంగా ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.దుర్వాసనతో దగ్గు, తుమ్ములు, ఆయాసం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.రాత్రి వేళల్లో దుర్వాసన



మరింత తీవ్రంగా ఉంటోందని, దీంతో ఇళ్లలో ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన తీవ్రత కారణంగా కొన్ని సందర్భాల్లో ఇళ్లలో ఉండేందుకు కూడా ఇబ్బందికరంగా మారుతోందని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరారు. రిలయన్స్ గ్యాస్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న వాయువులు, దుర్వాసనకు గల కారణాలపై కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాంట్ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుందా లేదా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.అవసరమైతే దుర్వాసనకు కారణమవుతున్న కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్యాస్ ప్లాంట్ యాజమాన్యం భద్రతా, పర్యావరణ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రంపై అధికారులు స్పందించి ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది అని తెలియచేశారు.

# మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి ఎం ఎల్ ఏ మాదవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 7**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపీహెచ్‌బీ డివిజన్‌లోని రోడ్ నంబర్ 1, రోడ్ నంబర్ 5 ప్రాంతాల్లో సోమవారం నాడు పర్యటించారు. ఆయా ప్రాంతాలో నెలకొన్న తాగునీటి సమస్యపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, ఆయన స్వయంగా ఆయా ప్రాంతాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుతం ఉన్న వాటర్ పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచి,



అవసరమైన చోట అదనపు ఏర్పాట్లు చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి స్థానికులకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అంతేకాకుండా భవిష్యత్తులో కూడా ఈ ప్రాంతాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించి శాశ్వత పరిష్కారం దిశగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గౌడ్, వల వల నాయుడు, వాటర్ వర్క్స్ అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచరాయి భూముల పరిరక్షణకు కమిటీ ఏర్పాటు

**●దండేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 429 భూముల రక్షణకు కమిటీ ఏర్పాటు**

**●రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యం:కామెర లక్ష్మణ్**

**ఎల్కతుర్తి అక్టోబర్ 5 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో పంచరాయి భూముల పరిరక్షణ కోసం రైతులు, భూమి హక్కుదారులు కలిసి పంచరాయి భూమి సంరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.దండేపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 429కు సంబంధించిన



భూములను పరిరక్షించేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు రైతులు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ భూములకు సంబంధించిన పట్టా పుస్తకాలు, హక్కు పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. తమ భూములను ఇతరులకు కట్టబెట్టేందుకు లేదా ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే సహించబోమని స్పష్టం చేశారు. భూముల పరిరక్షణ కోసం అవసరమైతే గ్రామస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.కమిటీ అధ్యక్షుడిగా కామెర లక్ష్మణ్, ఉపాధ్యక్షురాలిగా జూపాక రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సంధ్య, సహాయ కార్యదర్శిగా సరోజన ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా జన్నుబాయి, సాంబయ్య, గడ్డం సులోచన, మారుపాక ప్రమీల తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.దండేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 429 భూములకు సంబంధించి రైతుల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా పనిచేస్తామని కమిటీ అధ్యక్షుడు కామెర లక్ష్మణ్ తెలిపారు.ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించి, రైతుల హక్కులను పరిరక్షిస్తూ న్యాయం చేయాలని కోరారు.

# పరకాల ప్రభాకర్‌తో ఆత్మీయ భేటీ:దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చ

**●తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ**

**హనుమకొండ, అక్టోబర్ 5(జనసముద్రం)**

తెలంగాణ పర్యటనలో భాగంగా ఆదివారం హనుమకొండకు విచ్చేసిన ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్‌ను పలువురు ప్రముఖులు ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత దేశ, తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ఎన్నికల పరిస్థితులు, మైనారిటీల సామాజిక--ఆర్థిక స్థితిగతులు తదితర అంశాలపై విస్తృతంగా



చర్చించారు.పరకాల ప్రభాకర్ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు మంత్రివర్గంలో పనిచేసిన పరకాల శేషావతారం కుమారుడు. అలాగే కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భర్తగా కూడా ఆయన సుపరిచితులు.ఈ ఆత్మీయ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవీఎస్ శ్రీనివాసాచారి, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్, రెగ్యులేటరీ అఫైర్స్ నిపుణులు డాక్టర్ అనిల్ కంధుల, వరంగల్ డాక్టర్ సెల్ కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.దేశంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యవస్థ, ప్రజల సామాజిక--ఆర్థిక సమస్యలు, వివిధ వర్గాల రాజకీయ భాగస్వామ్యం తదితర అంశాలపై ఈ సందర్భంగా అభిప్రాయాల మార్పిడి జరిగింది.

# మురళీకృష్ణకు ఏఐఎస్ఎఫ్ మండల నాయకుల సన్మానం




**జన సముద్రం న్యూస్ ।నల్లగొండ। నాంపల్లి।అక్టోబర్। 5**

నాంపల్లి: ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు నిర్వహిస్తానని తెలిపారు. మండల జిల్లా విద్యార్థుల సహకారం ప్రోత్సాహంతో విద్యార్థుల సమస్యలపై ఐక్యంగా బలమైన ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అన్నేపాక అనిల్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వెంకటాచారి మండల నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రానగర్‌లో బీజేపీలోకి యువత చేరికలు: యువశక్తితో బాలోపేతమైన బిజెపి

**●యువతకు కండవాలు కప్పిన మండల అధ్యక్షుడు:మంతుర్తి శ్రీకాంత్**



**ఎల్కతుర్తి, అక్టోబర్ 5 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామంలో పలువురు యువకులు బీజేపీలో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఇంద్రానగర్ మాజీ సర్పంచ్ కడారి ప్రసాద్, నమిండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. మోదీ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో బీజేపీతో కలిసి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో సందేలా మధు, సందేలా చందు, గొర్రె చరణ్, కడారి అఖిల్, వూట్కూరి రాకేష్, కోడూరి అభి సాకేత్, సుర వినయ్, నక్క రాకేష్, ముడుతనపల్లి కిరణ్, కోడూరి హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చీదురాల వెంకటేష్, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముషీకే వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామకం

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి.**



హుజూర్నగర్ మండల పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి గారు బూరుగడ్డ మాచవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులను నియమించడం జరిగింది . బూరుగడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గువ్వల నాగేందర్ ముదిరాజ్ అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోమ గాని నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా కందుకూరి రవి సెక్రటరీ యారగని లక్ష్మీనారాయణ కార్యదర్శులుగా కోలా కృష్ణ ప్రసాద్ ఉప్పుతల నరేష్ లను నియమించడం జరిగింది అదేవిధంగా మాచవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మేకపోతుల వెంకయ్య గారిని వర్కింగ్ ప్రెసిడెంట్గా శీలం సైదులు ప్రధాన కార్యదర్శి రాగం నాగయ్య కార్యదర్శి గూడెపు సాంబశివరావు సెక్రటరీగా మట్టపల్లి నీ నియమించడం జరిగినది ఇట్టి నియామకాలనుకు సహకరించిన పార్టీ పెద్దలు హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ గారు ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఇడుపుగంటి సుబ్బారావు మాజీ ఎంపిటిసి గూడెం శ్రీనివాస్ గారు గ్రామ సర్పంచ్ ఎరగని రాధా నాగరాజు గారికి అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది

# టీ ఏం యు (ఏ ) ఐ.ఎన్.టీ.యు.సి.బలపరిచిన టీ.డబ్ల్యూ.యు,డబ్లూ.ఎఫ్,యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 7**

కూకట్‌పల్లి: టీ.ఎం.యు.ఐ.ఎన్.టీ.యు.సి.బలపరిచిన .టీ డబ్ల్యూ.యు, ఎస్ డబ్ల్యు.యు.యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిటీపీసీసీ వైస్-ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై కార్మికులు, యూనియన్ నాయకులు మరియు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.
బండి రమేష్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం మరియు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, టీ డబ్ల్యూ యు.ఎస్ డబ్ల్యు ఎఫ్ .యూనియన్లను మరింత బలోపేతం చేసి కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న యూనియన్ నాయకత్వాన్ని అభినందించిన బండి రమేష్ రాబోయే యూనియన్ ఎన్నికల



సన్నాహాల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్టోల్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, ఏఎంసీ డైరెక్టర్ పుష్ప రెడ్డి, డీసీసీ వైస్-ప్రెసిడెంట్ రాఘవేంద్రరావు, టీ ఎం యు వ్యవస్థాపకులు ఈ. ఆస్వాదమరెడ్డి, టీ డబ్ల్యూ యు అధ్యక్షులు మొగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బస్ డిపో పర్సన్స్ యూనియన్ నాయకులు, బస్ డిపో నాయకులు, కార్మికులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోడీచచే ర్ల వినోద్ కుమార్ ను అభినదించిన వద్దే పల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 7**

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా కోడిచెర్ల వినోద్ కుమార్ నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కోడిచెర్ల వినోద్ కుమార్‌ను అభినందించి, శాలువాతో సన్మానించారు. పార్టీకి, ఓబీసీ మోర్చాకు సేవలందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత,

- ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి
- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5, 2026:**
ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ లతో కలిసి హాజరై ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఖానాపూర్, ముధోల్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, భూ సంబంధిత అంశాలు, గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ భూములకు సంబంధించిన రికార్డులలో



పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత మేరకు సేవలను సులభతరం చేయాలని తెలిపారు.
రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న భూ పరిపాలన, భూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత దరఖాస్తుల స్వీకరణ--పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు, భూ రికార్డుల నవీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, క్షేత్రస్థాయి పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, రికార్డులలో మార్పులు, హక్కుల నమోదు, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక, గృహాల మంజూరు, నిర్మాణ ప్రారంభం, వివిధ దశలలో ఉన్న ఇండ్ల సంఖ్య, నిర్మాణాలు పూర్తి కాని కారణాలు, పెండింగ్‌లో ఉన్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని గ్రామ, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం, శాఖల మధ్య సమన్వయం అందించాలని సూచించారు.




నిర్మాణాలు వివిధ దశలలో నిలిచిపోయిన చోట సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.
జిల్లాల వారీగా భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలతో పాటు అవసరమైన చోట అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా ప్రతి శాఖకు స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, పెండింగ్‌లో ఉన్న పనులు, దరఖాస్తులు, నిర్మాణాలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా అమలవుతున్నందున, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు.
అంతకుముందు నిర్మల్ జిల్లాలోని బాసర ప్రాంతంలో గోదావరి పుష్కరాలకు సంబంధించి రహదారుల అభివృద్ధి పనులు, లోకేశ్వరం మండల కేంద్రం, దస్తురాబాద్ మండలం గొడిసెరాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి (కాకా),

- మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5, 2026:**
కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా కార్మిక శాఖ అధికారి క్రాంతి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై గడ్డం వెంకటస్వామి (కాకా) చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి (కాకా) కార్మిక పక్షపాతిగా, దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే బలమైన విశ్వాసంతో పనిచేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. కార్మికులకు



కేవలం వేతనాలు మాత్రమే కాకుండా "డిగ్నిటీ ఆఫ్ లేబర్" గౌరవం లభించాలనే భావనతో జీవితాంతం కృషి చేశారని తెలిపారు. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు విశేషంగా కృషి చేశారని, ప్రతి మనిషి మనుగడకు ఆహారం, దుస్తులు, నివాసం అత్యంత ముఖ్యమైనవని గుర్తించి, పేదలు, గుడిసెల్లో నివసించే ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. జాతీయ గుడిసెల సంఘం ద్వారా గుడిసెలలో జీవిస్తున్న పేద ప్రజలకు నివాస సౌకర్యం కల్పించేందుకు కృషి చేశారని, దాదాపు 30 కాలనీలలో ఇళ్ల ఏర్పాటుకు చేసిన కృషి పేద ప్రజల జీవితాలలో గణనీయమైన మార్పును తీసుకువచ్చిందని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా నిలిచి, సామాజిక న్యాయం కోసం గడ్డం వెంకటస్వామి (కాకా) పోరాడారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడలలో నడుస్తూ, ఆశయాల సాధనే



లక్ష్యంగా పని చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. దేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాకా వెంకటస్వామి పేర్లు సార్వజనీన సంక్షేమం కోసం చేసిన సేవలకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. గడ్డం వెంకటస్వామి (కాకా) వారసులు ప్రస్తుత కాలంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ఉపాధి పొందుతున్న గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కొత్త చట్టం తీసుకురావడంలో కృషి చేశారని తెలిపారు. కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా గడ్డం వెంకటస్వామి (కాకా) ఆశయాలను కొనసాగిస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా అసత్య ప్రచారలపై చర్యలు తీసుకోవాలి.కాంగ్రెస్ నాయకులు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్**
నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్లుగొండ మధు సుధన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నా బీఆర్ఎస్ నాయకులుపై అమంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ బీఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచార వీడియోలు పెడుతూ సోషల్ మీడియాలో తప్పుడు వార్తగా ప్రచారం చేస్తున్న అసమర్థ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు కోట్ల సాయిబాబా,సిద్దగోని రమేష్ గౌడ్,సాయికుమార్. అసాధ్య ప్రచారం చేస్తూ రాజకీయ మనగడ కోసం పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి. అత్యంత సన్నిహితులు ఎల్లుగొండ.మధు సుధన్ రెడ్డిపై తప్పుడు వార్తలు సృష్టిస్తూ ఈ విధంగా ప్రచారం చేస్తున్నారని అమనగల్ మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు. ఆధ్వర్యంలో అమనగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ చట్టపరంగా



కఠిన చర్యలు తీసుకోవాలని అయిన పేర్కొనారు ఈ కార్యక్రమంలో కాలే మల్లయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ యు ఐ. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.ఫరీద్,పులికంటి మైసయ్య తదితరులు పాల్గొన్నారు

# మృతిల కుటుంబాలను పరామర్శించిన పాపిశెట్టి రాము

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామానికి చెందిన మద్దూరి పెంటయ్య. అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా ఆమనగల్లు సమీపంలోని మేడిగడ్డ గ్రామానికి చెందిన వడ్త్యావత్ హుని.కూడా అనారోగ్యంతో మృతి చెందారు.
ఇద్దరి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు.పాపిశెట్టి రాము. ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు మృతుల కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ విషాద సమయంలో మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారి బాధలో భాగస్వాములమని



తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.
ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామ్ మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్. రమేష్ యాదవ్. రాకేష్. జంగయ్య. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సున్నం చెరువు ను పరిశీలించి నా ఎం ఎల్ ఏ మాదవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 7**

అల్లాపూర్ డివిజన్‌లోని సున్నం చెరువు ప్రాంతాన్ని సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సొసైటీ, పర్వతనగర్ ప్రాంతాల నుంచి వస్తున్న సీవరేజ్ లైన్ సమస్య పై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.
సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. హైడ్రా, హెచ్‌ఎండబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సేవరేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు.
అలాగే వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే.. ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.
అనంతరం గాయత్రినగర్‌లో రోడ్డు పనులను కూడా




ఎమ్మెల్యే పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ప్రజలకు సంబంధించిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, ఐలయ్య, తిరుపతి, బాబా, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 7**

అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ ాఅయిుఅఖు దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంకటేష్ గౌడ్ సదరు కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని ఎయిర్ టెక్ యంత్రం తో డ్రైనేజ్ లైన్లు శుభ్రం చేయించి సమస్యను




తాత్కాలికంగా నివారించడం జరిగిందని అన్నారు. త్వరలోనే నూతన డ్రైనేజ్ వ్యవస్థ మంజూరు చేయించి, సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి.ఎ.భాస్కర్, బిక్షపతి, మధులత, యాస్మిన్, మల్లేష్, శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులకు స్పందించిన బి.ఆర్.ఎస్ నేత సత్తిబాబు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 5.**
ప్రజా సమస్యల పట్ల అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వేళ ఒక రాజకీయ నాయకుడు తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. మణుగూరు -- ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఉన్న ఐలాపురం బ్రిడ్జిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ బ్రిడ్జిపై భయంకరమైన, భారీ గుంతలు ఏర్పడి ఇనుప సువ్వలు సైతం బయటకు రావడంతో ఇక్కడి రహదారి మృత్యుకూపంగా మారింది. రాత్రి వేళల్లో వర్షం పడినప్పుడు ఇక్కడ ప్రయాణించడం వాహనదారులకు నరకప్రాయంగా మారింది. పాఠశాల బస్సులు, అత్యవసర వాహనాలు వెళ్లేటప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు దుస్థితిపై స్థానిక ప్రజలు, వాహనదారులు ఎన్నో కథనాలను ప్రచారం చేసినప్పటికీ, మీడియాలో వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు



గానీ, యంత్రాంగం గానీ కనీసం స్పందించలేదు. ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారుల తీరును చూసి, పినపాక బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు సామాజిక బాధ్యతను భుజానకెత్తుకున్నారు.తన సొంత ఖర్చులతో ప్రమాదాలకు నిలయంగా మారిన ఆ భయంకరమైన గుంతలను పూడ్చివేయించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పోలిశెట్టి సత్తిబాబు తన సొంత డబ్బుతో పూర్తి చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడేలా చొరవ చూపిన సత్తిబాబుని వాహనదారులు, స్థానిక ప్రజలు, పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసల జల్లు కురిపించారు.

# భద్రాచలం టౌన్ నూతన సీఐ గా నట్ల రాజు నియామకం.

**సోమవారం బాధ్యతలు స్వీకరించిన సీఐ సట్ల రాజు**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 5 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం టౌన్ ఎస్ హెచ్ ఓ గా నట్ల రాజు నియమితుల య్యారు. వీరికి ముందు సిఐ గా బాధ్యతలు నిర్వర్తించిన నాగరాజు ఖమ్మం ట్రాన్సుర్ కావడంతో భద్రాచలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నట్ల రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# పినపాకలో ఎస్ఏ--1 జవాబు పత్రాల మూల్యాంకనం.



**జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 5.**
పినపాక మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ-1 సంగ్రహణాత్మక బాహ్య మూల్యాంకనం సోమవారం ప్రారంభమైంది. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాహ్య మూల్యాంకనానికి ఎంపిక చేసినట్లు ఎంఈఓ కొమరం నాగయ్య తెలిపారు. 12 ప్రాథమిక, 5 ఉన్నత పాఠశాలలకు చెందిన తెలుగు, గణితం జవాబు పత్రాలను బాహ్య మూల్యాంకన కేంద్రానికి తరలించి, ఉపాధ్యాయులకు ప్రత్యేక విధులు కేటాయించినట్లు చెప్పారు. తెలుగు 194, గణితం 142 జవాబు పత్రాలను ఉపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో దిద్ది, మార్కులను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేశారని తెలిపారు. తెలుగు, గణితానికి నలుగురు చొప్పున ఉపాధ్యాయులు మూల్యాంకనంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. నమోదు చేసిన మార్కులను అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఎంఈఓ కొమరం నాగయ్య వెల్లడించారు. పరీక్షలకు సంబంధించిన మిగిలిన జవాబు పత్రాలను కూడా ఇదే విధంగా మూల్యాంకనం చేసి మార్కులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ డివైడర్లలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే జారె,వైస్ చైర్పర్సన్ జూపల్లి

**•పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు**

**అశ్వారావుపేట, అక్టోబర్ 5:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ సుందరీకరణ, పచ్చదనం పెంపొందించే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా అశ్వారావుపేట పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ డివైడర్లలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్వయంగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొని మొక్కలు నాటారు.
పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న సెంట్రల్ డివైడర్లలో పచ్చదనం పెంచడం ద్వారా అశ్వారావుపేట పట్టణానికి మరింత ఆకర్షణీయమైన రూపాన్ని తీసుకురావడంతో పాటు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే సెంట్రల్ లైటింగ్‌తో అభివృద్ధి చేసిన డివైడర్లలో మొక్కలు పెంచడం ద్వారా రహదారి పరిసరాలను పచ్చదనంతో తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.

**పచ్చదనంతో పట్టణ సుందరీకరణ**
పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకల నేపథ్యంలో పచ్చదనం ప్రాధాన్యత మరింత పెరుగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రధాన రహదారుల వెంట మొక్కలు పెంచడం వల్ల పట్టణ సుందరీకరణతో పాటు



పర్యావరణ పరిరక్షణకు కూడా కొంతమేర దోహదపడుతుందని తెలిపారు. సెంట్రల్ డివైడర్లలో మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు. నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదిగే వరకు వాటికి క్రమం తప్పకుండా నీరు అందించడం, రక్షణ కల్పించడం, అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.

**పట్టణాన్ని పచ్చగా తీర్చిదిద్దే లక్ష్యం**
అశ్వారావుపేట పట్టణంలో అభివృద్ధి పనులతో పాటు పచ్చదనం, పారిశుధ్యం, రహదారుల సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. పట్టణంలోకి వచ్చే ప్రజలకు, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రధాన రహదారులను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రభుత్వ సంస్థలు, మున్సిపాలిటీ, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే పట్టణంలో పచ్చదనాన్ని మరింత పెంచవచ్చని అన్నారు. మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యం అవసరం
పట్టణ సుందరీకరణ కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రహదారుల వెంట, డివైడర్లలో నాటిన మొక్కలను ఎవరూ ధ్వంసం చేయకుండా చూడాలని, వాటి సంరక్షణకు సహకరించాలని కోరారు. మొక్కలు పెరిగి పచ్చదనం విస్తరించినప్పుడు పట్టణానికి ప్రత్యేక ఆకర్షణ ఏర్పడుతుందని తెలిపారు.
మున్సిపల్ అధికారులు, సిబ్బంది నాటిన మొక్కల సంరక్షణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. డివైడర్లలో పచ్చదనం పెరగడంతో పట్టణంలోని ప్రధాన రహదారులకు కొత్త రూపు వస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, జిల్లా జనరల్ సెక్రెటరీ కోలా లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ దిలీప్, మున్సిపల్ కౌన్సిలర్లు మిండా హరిబాబు, నార్లపాటి దివాకర్, నార్లపాటి మహేష్, కట్ట సింధుజ, నాగ సునీత, తిరుమల శెట్టి వెంకన్న బాబు, చిన్నంశెట్టి శ్రీను, దేరంగుల ప్రసాద్, కారం కనకదుర్గ, సీమకుర్తి వెంకటేశ్వరరావు, తాడేపల్లి రవి, కాసాని పద్మ శేఖర్, గుడపాటి గోవింద్, అప్పలరాజు, అలా సత్యనారాయణ, వెలుపుల సత్యనారాయణ, సర్పంచులు, ఉప సర్పంచ్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అక్రిడేషన్ కార్డుల మంజూరుపై సమగ్ర విచారణకు డిమాండ్ : మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ.

**- భద్రాద్రి కొత్తగూడెంలో సుమారు 800 కార్డుల మంజూరుపై అనుమానాలు.**
**- అర్హత లేని వారికి కార్డులు ఇచ్చారా..? నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు ఎందుకు అన్యాయం...?**
**- ఏపీఆర్ఓపై వస్తున్న ఆరోపణలపై కలెక్టర్ స్పందించాలి.**

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 5.**

అక్రిడేషన్ జర్నలిస్టు కార్డుల మంజూరు ప్రక్రియపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్ద సంఖ్యలో



అక్రిడిటేషన్ కార్డులు మంజూరయ్యాయనే అంశంపై ప్రజల్లో, జర్నలిస్టు వర్గాల్లో చర్చ జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారు 800 వరకు అక్రిడేషన్ కార్డులు మంజూరైనట్లు పేర్కొంటూ, వాటి మంజూరు ప్రక్రియ, అర్హతలు, పత్రాల పరిశీలన, సర్క్యులేషన్ తదితర అంశాలపై పారదర్శకంగా విచారణ జరపాలని కోరారు.
అక్రిడేషన్ కార్డుల మంజూరులో అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత లభించిందా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కొన్ని వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, వాటి వాస్తవాలను అధికారిక విచారణ ద్వారా తేల్చాలని కోరారు. ఇటీవల ఇతర జిల్లాల్లో కూడా అక్రిడిటేషన్ వ్యవస్థకు సంబంధించి ఆరోపణలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు విచారణలు చేపట్టిన ఉదాహరణలను ప్రస్తావించిన దుర్గ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఇలాంటి ఆరోపణలపై జిల్లా యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్డుల మంజూరుకు సంబంధించిన దరఖాస్తులు, పత్రాలు, పత్రికల సర్క్యులేషన్ వివరాలు, వర్కింగ్ జర్నలిస్టుల హాజరు/పని చేస్తున్నట్లు నిర్ధారించే రికార్డులు, సంబంధిత కమిటీ నిర్ణయాలు తదితర అంశాలను పరిశీలించాలని ఆమె కోరారు. విచారణలో అర్హత లేని వారికి అక్రిడేషన్ కార్డులు మంజూరైనట్లు తేలితే నిబంధనల ప్రకారం వాటిని రద్దు చేసి, నిజంగా పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ నేను ఉంటాను. ఏ యూనియన్‌తో సంబంధం లేకుండా, జర్నలిస్టుల హక్కుల కోసం నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తాను" అని దుర్గ స్పష్టం చేశారు.
జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని సమగ్ర విచారణకు ఆదేశించి, అక్రిడేషన్ ప్రక్రియలో పారదర్శకతను, నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయాన్ని కల్పించాలని ఆమె కోరారు.

# ఆపదలు అండగా నిలిచిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**•నేరెళ్లపల్లి గ్రామ బాధితుడికి రూ.3.50 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయం**
**•ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు**

**జనసముద్రం న్యూస్ ।నల్లగొండ। నాంపల్లి ।అక్టోబర్ 5**

నాంపల్లి మండలంలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన జిల్లవోని రాములు కుమారుడు జిల్లవోని రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని రమేష్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నిలిచారు.రమేష్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.3,50,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి వైద్య




చికిత్స ఖర్చుల కోసం ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన సహాయం అందించేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముందుండటం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.
నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3.50 లక్షల సహాయం మంజూరు చేయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.
ప్రజా సమస్యలను కేవలం రాజకీయ అంశాలుగా కాకుండా మానవీయ కోణంలో చూసి ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గఫ్ఫార్ మేకల రమేష్ గొర్ల అంజయ్య మాద రమేష్ పల్లె క్షేత్రయ్య పల్లె శ్రీరాములు మదగోని శ్రీశైలం బచ్చన బోయిన కొండలు ఎడ్ల చంద్రయ్య మాద వెంకటేష్ మేకల రాజు కర్నాటి అంజి చాంద్ పాషా సైద్ సేన్ ఆక లింగయ్య ఆక నర్సింహ ఆక యాదయ్య హాస్సెన్ ఎడ్ల శ్రీరాములు ఎడ్ల వెంకన్న గొర్ల సత్తి వంగూరి సైదులు షేక్ జానీ తదితర కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
రమేష్ కుటుంబం అనారోగ్య పరిస్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎమ్మెల్యే స్పందించి రూ.3.50 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయం మంజూరు చేయించడం ఆయన మానవత్వానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకుని అవసరమైన సమయంలో వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి నేరెళ్లపల్లి గ్రామస్థులు బాధిత కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# జగిత్యాలలో రెస్టారెంట్లపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**(జనసముద్రం న్యూస్)**
**జగిత్యాల జిల్లా**
జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బృందం సోమవారం పలు రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.
ఈ సందర్భంగా రెస్టారెంట్లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిస్థితులను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, పరిశుభ్రత లోపాలను గుర్తించిన అధికారులు పీఎంఆర్, మండీ, కింగ్స్ మండీ రెస్టారెంట్లపై నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నారు. ఆయా రెస్టారెంట్లకు కలిపి మొత్తం రూ.25 వేల వరకు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను





పాటించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం నిర్వాహకుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయడంతో పాటు, కుళ్లిపోయిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను వినియోగించరాదని హెచ్చరించారు.
పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే హోటళ్లు, రెస్టారెంట్లపై మున్సిపల్ శాఖ తరఫున ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని కమిషనర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, రాము, చందు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**--పదవ తేదీలోగా దరఖాస్తులకు గడువు**
**--జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి**

**జనసముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్5:**
**(కోహెడ ప్రసాదరావు)**



సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ ఉచిత ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ రెసిడెన్షియల్ కోచింగ్ కై అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ శిక్షణ సంస్థలలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు పోటీ పడే సిద్దిపేట జిల్లాకు చెందిన యువతీ యువకులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. సిద్దిపేట జిల్లాలోని అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు మూడు నెలలపాటు ఉచిత ప్రిలిమినర్ ఎగ్జామినేషన్, శిక్షణ రెసిడెన్షియల్ సౌకర్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. వాటిలో ఉచితంగా శిక్షణ పొందడానికి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నాయని, అభ్యర్థులు ఎంపిక స్టడీ సర్కిల్ రిజర్వేషన్ ప్రకారం డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుతుందని, అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు వారు దరఖాస్తులు చేసిన ఎస్సై, పిసి ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన రిజిస్ట్రేషన్ ఫారం, ఎస్ఎస్సి ఇంటర్మీడియట్, డిగ్రీ ,టిసి, కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రములతో పాటు కావలసిన సర్టిఫికెట్స్ డైరెక్టర్ టి జి ఎస్ సి స్టడీ సర్కిల్ సిద్దిపేట నందు సమర్పించాలన్నారు.
ఆన్ లైన్ దరఖాస్తులను ఈనెల10 పదవ తేదీ . సాయంత్రం 5.00 గంటల లోగా సమర్పించాలని అలాగే ఇతర వివరముల కొరకు ఫోన్. 7989332923 నెంబర్ ని సంప్రదిం0చగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యంగా జనసేన కార్యాచరణ : కోసని అంకబాబు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 5.**
జనసేన పార్టీ తరఫున ఉమ్మడి ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గడల శ్రీనివాస్‌ను గెలిపించి శాసనమండలికి పంపించేందుకు ప్రతి జనసైనికుడు కృషి చేయాలని జనసేన పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కోసని అంకబాబు అన్నారు.పినపాక మండలం, బయ్యారం క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఓటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకోవడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.



పార్టీ విధానాలు, అభ్యర్థి వివరాలను ఓటర్లకు తెలియజేస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని అంకబాబు పిలుపునిచ్చారు. ప్రతి జనసైనికుడు బాధ్యతగా పనిచేసి ఎన్నికల కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన ఎన్నికల కోఆర్డినేటర్లు మల్లెల సాయి, బండి నరేష్, ప్రశాంత్, కార్యకర్తలు సరేష్ , శ్రీను (అమ్ములు),చెన్న రాంబాబు, బొగ్గుల వెంకటేష్, గోనే బాబు, పుట్టి శ్రీనివాస్, కె వెంకటేశ్వర్లు,జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ఎమ్మెల్సీ ఓటర్లు పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకట స్వామి, (కాకా) 97వ జయంతి వేడుకలు,





**భీమారంలో పేద మహిళలకు చీరల పంపిణీ,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5:**
మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలను భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి, (కాకా), జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కార్మికులు, పేదలు, అణగారిన, వర్గాల ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషిచేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడని, దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే బలమైన విశ్వాసంతో పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు

# సర్దార్ పటేల్ నగర్‌లో ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధికి కృషి



**మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం సోదరులు**

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 05:**
సర్దార్ పటేల్ నగర్‌లోని ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్‌తో కలిసి ముస్లిం సోదరులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. శ్మశానవాటికకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.
ముస్లిం సోదరులకు ఎంతో అవసరమైన శ్మశానవాటికలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల అభివృద్ధి తదితర పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని శ్మశానవాటిక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.
అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టి ముస్లిం సోదరులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.




# అలాంటి పాత్రల్లో నటించాలనుంది: కృతిసనన్

విభిన్నమైన జానర్‌లు, పాత్రలతో ప్రయోగాలు చేసిన తర్వాత.. ఒక మహిళా సూపర్ హీరో పాత్రను పోషించాలనుకుంటున్నట్లు తన మనసులోని మాటను బయటపెట్టారు బాలీవుడ్ కథానాయిక కృతిసనన్. ప్రతినాయిక ఛాయలున్న, యాక్షన్ ప్రధాన పాత్రల్లో నటించాలని కూడా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. తన ఫిల్మోగ్రఫీలో వైవిధ్యమైన చిత్రాలకే చోటు ఇస్తానని పలు సందర్భాలలో చెప్పుకొచ్చే ఈమె.. భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు పోషించాలనుకుంటున్నారనే దాని గురించి మాట్లాడారు."నా సినీ ప్రయాణంలో రొమాన్స్, డ్రామా, కామెడీ.. ఇలా ఎన్నో వైవిధ్యమైన జానర్లలో కనిపించి ప్రేక్షకుల్ని అలరించా. ఇకపై మరింత సవాలుతో కూడిన పాత్రల్లోకి అడుగుపెట్టాలనుకుంటున్నా. దీంతో పాటు ఒక సూపర్ ఉమెన్ లాంటి పాత్ర చేయాలనుకుంటున్నా. ఇప్పటి వరకు ఉన్న సూపర్‌హీరోలందరూ ఎక్కువగా మగవాళ్లే. అందుకే కచ్చితంగా ఒక మహిళా సూపర్ హీరో ఉండాలని కోరుకుంటున్నా. సూపర్ హీరో జానర్‌లో నటించడమంటే నాకెంతో ఇష్టం. ఎందుకంటే నేనూ యాక్షన్ చేయాలి కదా" అని చెప్పారు కృతిసనన్.

# చిరు 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు




అగ్ర నటుడు చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా' . తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని తెలిపారు. ఈ మూవీలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు దర్శకుడు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'వెండితెరపై కొన్ని పాత్రలు ఎప్పటికీ చెరగని ముద్ర వేస్తాయి. అలాంటి ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో నటించనున్నారు" అని ఆయన రాసుకొచ్చారు. ?ఈ హై-వోల్టేజ్ ఎంటర్‌టైనర్‌కు ఆయన రాక మరింత బలాన్ని చేకూరుస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేశారు. ఇక, ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరు 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్న విషయం తెలిసిందే.

## నా జీవితంలో ఒక ప్రేమకథ ఉంది...కానీ బ్రేకప్ అయింది..



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు, 'సిగ్మా' చిత్ర దర్శకుడు జాసన్ సంజయ్ తన వ్యక్తిగత జీవితం గురించి తొలిసారి స్పందించారు. తన జీవితంలో ఒకే ఒక్క లవ్‌స్టోరీ ఉందని, అది కూడా మ్యూచువల్ బ్రేకప్‌తో ముగిసిందని ఆయన వెల్లడించారు. ఆ బ్రేకప్ తర్వాతే తాను సినిమాలపై పూర్తిగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. "నా జీవితంలో ఒకే ఒక్క ప్రేమకథ ఉంది. కాలేజీ రోజుల్లో దాదాపు ఏడాదిన్నర పాటు మేం ప్రేమించుకున్నాం. నేను విదేశాల్లో చదువుకుంటున్న సమయంలో మా మధ్య దూరం పెరిగింది. ఆ తర్వాత ఇద్దరం మాట్లాడుకునే ఆ బంధానికి ముగింపు పలికాం. అదొక మ్యూచువల్ బ్రేకప్" అని జాసన్ వెల్లడించారు.బ్రేకప్ బాధ నుంచి ఎలా బయటపడ్డారని అడగ్గా.. "ఆ సమయంలో నేను యువన్ శంకర్ రాజా లవ్ సాంగ్స్ ఎక్కువగా వినేవాడిని. అప్పట్లో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలాంటి స్టోరీలు పెట్టలేదు. సోషల్ మీడియాకు దూరంగా ఉన్నా. మళ్లీ స్టోరీలు పెడితే పాత జ్ఞాపకాల్లో చిక్కుకుపోతామని భావించా. అందుకే ఇద్దరం దూరం పాటించాం. వద్దనుకున్న పనులు చేయకుండా నన్ను నేనే కంట్రోల్‌లో ఉంచుకున్నా" అని ఆయన వివరించారు. ప్రస్తుతం అంతా బాగానే ఉందని, గతాన్ని వదిలేసి జీవితంలో ముందుకు సాగిపోతున్నట్లు తెలిపారు. ఆ బ్రేకప్ తర్వాతే తాను 'సిగ్మా' సినిమా పనిలో బిజీ అయినట్లు చెప్పారు.

# డీప్‌ఫేక్ వీడియోలు.. ఆ ఖాతాల వివరాలు 'మా' సేకరిస్తోంది: మంచు విష్ణు



ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన 'డీప్‌ఫేక్' ఘటనపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని కేవలం ఒక ఘటనగా కాకుండా.. భవిష్యత్తులో ఎదురుకానున్న ప్రమాదాలకు ఒక హెచ్చరికగా చూడాలన్నారు. ఈ సందర్భంగా సినిమాల విడుదలకు ముందు ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారం చేసే వారి గురించి కూడా ఆయన మాట్లాడారు.డీప్‌ఫేక్ వీడియోలపై రామ్ పోతినేని చెప్పిన మాటలను విష్ణు ప్రస్తావించారు. ఆన్‌లైన్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలన్న రామ్ మాటలపై చర్చ జరగాలన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఎప్పటికీ గౌరవించాల్సిందేనని.. కానీ, అదే అదునుగా తీసుకొని అజ్ఞాతంగా ఉంటూ ఇతరులను వేధించడానికి ఎవరికీ హక్కులేదన్నారు. ఒక వీడియోను తొలగించడం లేదా ఫిర్యాదు చేయడం ద్వారా సమస్య పూర్తిగా పరిష్కారం కాదని పేర్కొన్నారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌తో పాటు పరిశ్రమలోని అన్ని వర్గాలు కలిసి.. ఏఐ డీప్‌ఫేక్‌లు, ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో సినిమాలను దెబ్బతీసే ప్రయత్నాలను ఎదుర్కోవాలని.. దీని కోసం శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు."కొంతకాలంగా సినిమాలు, నటులు, దర్శకులను లక్ష్యంగా చేసుకుని పరిశ్రమలోనే కొందరు నెగెటివిటీని సృష్టిస్తున్నారు. సినిమా జయాపజయాలు ప్రేక్షకుల నిర్ణయంపై ఆధారపడి ఉండాలి. విమర్శలు, రివ్యూలు, ట్రోలింగ్.. ఇవన్నీ సినిమా ప్రపంచంలో సహజమే. కానీ, ప్రేక్షకులు సినిమా చూడకముందే.. దాన్ని దెబ్బతీయాలని చూడడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు" అని విష్ణు వ్యాఖ్యానించారు. 'ది ప్యారడైజ్' చిత్ర బృందం కూడా విడుదలకు ముందే ఇలాంటి వాటి నుంచి రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఒక సినిమా విజయం లేదా వైఫల్యం.. మొత్తం టాలీవుడ్ పరిశ్రమను నిర్వచించదన్నారు. పరిశ్రమ అందరిదనీ.. ఎంతమంది వచ్చినా.. ఇక్కడ ఎవరి స్థానం వారికి పదిలంగా ఉంటుందని చెప్పారు.మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాను ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్లు విష్ణు తెలిపారు. నటుల ఫొటోలను దుర్వినియోగం చేస్తూ వారిపై అసభ్యకరమైన కంటెంట్ చేసే వారిని, ప్రజలను తప్పుదోవ పట్టించే ఖాతాల వివరాలను 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) సేకరిస్తోందని వెల్లడించారు. "ప్రతి శుక్రవారం మనం పోటీ పడొచ్చు. కానీ మిగిలిన వారమంతా ఒకరినొకరు నాశనం చేసుకునేందుకు ప్రయత్నించకూడదు. సినిమాను గెలవనివ్వండి" అని విష్ణు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# నన్ను ప్రజలే స్టార్‌ని చేశారు.. రాజకీయాల దిశగా మరో హీరో!



విజయ్ సీఎం అయిన తర్వాత.. తమిళనాడు రాజకీయాల్లోకి వచ్చేందుకు పలువురు సినీ నటులు ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి శివకార్తికేయన్ చేరారు. తన అభిమానులతో సమావేశమయ్యారు. ఆదివారం చెన్నైలోని పోరూర్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి సుమారు 3 వేల మంది అభిమానులు, ఫ్యాన్స్ అసోసియేషన్ నిర్వాహకులు హాజరయ్యారు."నేను పీపుల్ మేడ్ స్టార్‌ని. మీ వల్లే ఈ స్థాయికి వచ్చాను. ఏ రంగంలోనైనా మన లక్ష్యంపై క్లారిటీ ఉండాలి. విమర్శించే వాళ్లు ఎప్పుడూ విమర్శిస్తూనే ఉంటారు. వారిని పట్టించుకోకుండా మనందరం ప్రేమతో కలిసి ఉండాలి" అని అభిమానులకు శివకార్తికేయన్ సూచించారు. ఇక ఈ సమావేశానికి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "బాగా చదవండి. బాగా సంపాదించండి. కుటుంబానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వండి. మనం ఎంత ఎక్కువ చదివితే.. మన ఆలోచనా విధానం అంత మెరుగవుతుంది. దీని వల్ల సోషల్ మీడియాకూ దూరంగా ఉండొచ్చు" అని అన్నారు. ప్రస్తుతం తమిళనాట హీరోలు నిర్వహిస్తోన్న ఫ్యాన్ మీట్‌లు ఆసక్తికరంగా మారాయి. ఇటీవల హీరో ధనుష్ , విశాల్ కూడా అభిమానులతో సమావేశమయ్యారు. ప్రజాసేవలో భాగం కావాలని వారు పిలుపునిచ్చారు. ఇక మరోవైపు తాను రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శక నటుడు రాఘవ లారెన్స్ ఇప్పటికే ప్రకటించారు.

# వెంకటేశ్, త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' విడుదల వాయిదా




అగ్ర కథానాయకుడు వెంకటేశ్ అభిమానులకు నిరాశ. ఆయన కీలక పాత్రలో త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం - హౌస్ నెం.47' విడుదల వాయిదా పడింది. నిర్మాత నాగవంశీ ఈ విషయాన్ని వెల్లడించారు. తొలుత అనుకున్న తేదీ ప్రకారం అక్టోబరు 9న ఈ మూవీని విడుదల చేయాలని చిత్ర బృందం భావించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా పూర్తికాకపోవడం వల్ల సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

**అందుకు క్షమించండి..**

"ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులకు తగిన సమయం లేదు. ఇలాగే విడుదల చేస్తే, మేము కూడా మీతో కలిసి నేరుగా శుక్రవారం థియేటర్‌లో సినిమా చూడాల్సి వస్తుంది. అక్టోబరు 9న మేము రావడం లేదని ముందే చెప్పి ఉంటే, వేరే సినిమాలైనా వచ్చి ఉండేవి. అలాగే ఈ నిర్ణయంతో వెంకటేశ్‌గారి అభిమానులు నిరాశ పడతారు. అందుకు క్షమించమని అడుగుతున్నా. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైలర్ కట్ చేసే సమయం కూడా లేదు. సినిమా విడుదలకు నాలుగు రోజుల ముందు వాయిదా వేయడం సబబు కాదు. ఇంకా రెండు సెట్ సాంగ్స్, ట్రైలర్ విడుదల చేయాల్సి ఉంది. ఇప్పుడు సమయం దొరికింది కాబట్టి, అన్నీ చక్కగా విడుదల చేస్తాం"

**విడుదల తేదీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు..**

"కొత్త విడుదల తేదీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం వెంకటేశ్‌గారు విదేశాల్లో ఉన్నారు. ఆయన వచ్చాక మాట్లాడి విడుదల తేదీపై తుది నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతం సోషల్‌మీడియా ట్రోల్స్ చూస్తుంటే భయంగా ఉంది. అలాంటి వాటికి అవకాశమివ్వకూడదనే ఆలస్యమైనా క్వాలిటీ ప్రొడక్ట్ ఇవ్వాలనే ఉద్దేశంతో సినిమా వాయిదా వేశాం. కాపీ అంతా చూసుకున్న తర్వాతే, విడుదల తేదీ ప్రకటిస్తాం. 'ఆదర్శ కుటుంబం' కాస్త ఆలస్యంగా వచ్చినా..వెంకటేశ్ గారి అభిమానులంతా నూటికి నూరు శాతం సంతృప్తి చెందేలా సినిమా ఉంటుంది." అని నాగవంశీ చెప్పారు. ఈ సినిమాలో వెంకటేశ్‌తో పాటు శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే 'నారాయణమ్మ' శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

## దశాబ్దం తర్వాత మారుమోగిన గోవిందనామం




**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/అక్టోబర్ 5/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలో దశాబ్దం తర్వాత మళ్లీ గోవింద నామస్మరణ మారుమోగింది. 2000 సంవత్సరంలో బస్టాండ్ నుంచి ఆలయం వరకు సుప్రభాతం నుంచి నిత్యకల్యాణం వరకు పూజా కార్యక్రమాలను భక్తులకు వినిపించేలా మైకుల వ్యవస్థను ఏర్పాటు చేశారు. గోదావరి పుష్కరాల సమయంలో ప్రధాన రహదారి విస్తరణలో అది తొలగిపోయింది. భక్తుల విజ్ఞప్తి మేరకు ఆలయ చైర్మన్ ఎస్.వి. సుధాకరరావు, ఈవో వెంద్ర త్రినాథరావు, ఈఈ డి.వి. భాస్కర్ చొరవతో లక్షలాది రూపాయల వ్యయంతో మైకుల వ్యవస్థను పునరుద్ధరించారు. బస్టాండ్ నుంచి విలాస మండపం వరకు ఒక జోన్, అక్కడి నుంచి ఉగాది మండపం వరకు రెండో జోన్, టోల్ గేట్ మీదుగా కొండపైకి మూడో జోన్ గా విభజించి మొత్తం 50 మైకులు ఏర్పాటు చేశారు. దీంతో మళ్లీ వేదఘోష వినిపిస్తోంది. అంతేకాక ఆలయంలో జరిగే కార్యక్రమాలు స్థానికులకు, భక్తులకు తెలుస్తుండడంతో భక్తులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సింహాద్రి అప్పన్న స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**నెల్లూరు, అక్టోబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

భీమిలి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారిని గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు స్వీకరించి, స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతోవర్ధిల్లాలనిఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకాంక్షించారు.

అనంతరం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇరువురు నాయకులు ఆత్మీయంగా పరస్పరం పలకరించుకుని, ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, కూటమి ప్రభుత్వ పాలన, ప్రజా సంక్షేమం, నియోజకవర్గాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి



మరింత విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను మరింత సమర్థవంతంగా కొనసాగించడంవంటి అంశాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు.

అదేవిధంగా నియోజకవర్గాల వారీగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు నాయకులు చర్చించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్రను మరింత బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## అసలు రోడ్డే లేని గ్రామానికి మహర్దశ..భూమిపూజ చేసిన నేతలు



**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ అక్టోబర్ 5 /ద్వారకాతిరుమల**

గోపాలపురం నియోజకవర్గం రామన్నగూడెం పంచాయతీ పరిధిలోని హెచ్. లింగపాలెం గ్రామానికి మహర్దశ పట్టింది. ఇప్పటివరకు అసలు రోడ్డే లేని ఈ గ్రామానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో 50 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. సోమవారం భూమిపూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మాజీ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాలకలపాటి గాంధీ, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుణ్ణం రవి, మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ నాయకులు గుణ్ణం మురళి, పి. గోపాలకృష్ణ, దావులూరి లలిత, మేడికొండ దేవేందర్, బోట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## కోరిన భక్తుల పట్ల కోర్కెలు తీర్చే కొండలో మారెమ్మ

**-గొప్ప మహిమాన్వితురాలిగా భక్తుల నమ్మకం.**
**-ఆంధ్రకర్ణాటక ప్రజల భక్తి ఆరాధ్య దైవం.**
**-మారెమ్మ దేవతను భక్తిశ్రద్ధల నడుమ కోలుస్తున్న భక్తులు.**
**-మంగళ, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు.**

**కుందుర్పి అక్టోబర్,05, జనసముద్రం న్యూస్:**

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన కొండలో మారెమ్మ మండల పరిధిలోని జంబుగుంపల పంచాయతీ కలిగోలిమి గ్రామ చివరన పెద్ద కొండలో వెలిసిన అమ్మవారికి మంగళవారం రోజున విశేష పూజలు జరిగాయి అనంతరం పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని. అమ్మవారికి రకరకాల పూలమాలతో సుందరంగా అలంకరించి అమ్మవారికి ఒడిబియ్యం, గాజులు, సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతానం, ఉద్యోగం, పంటల అభివృద్ధి వంటి అనేక కోరికలు నెరవేరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు మారెమ్మను తమ ఇంటి ఆరాధ్య దేవతగా భావించి ప్రతీ సంవత్సరం కుటుంబ సమేతంగా



దర్శనం చేసుకుంటున్నారు.

ఆలయంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు కొబ్బరికాయలు, పూలమాలలు, బెల్లం, నైవేద్యాలతో అమ్మవారిని పూజించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు.

## గురజాలలో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లపై జరిగిన దాడి పై స్పందించిన డిపో మేనేజర్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 5;**

రెండు రోజుల క్రితం గురజాల లో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లపై జరిగిన దాడి పై మాచర్ల డిపో మేనేజర్ సుచరిత మేడమ్ స్పందిస్తూ.. ఈరోజుల్లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ప్రతి దానికి కంప్లైంట్ లేకుండా ఇలా ఆర్టీసీ వారిపై దాడులు చేయడం అనేది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రయాణీకులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారు (డ్రైవర్, కండక్టర్ లు) కూడా మన లాంటి వారేనని గ్రహించి ప్రయాణీకులు సంయవనం పాటించాలని కోరారు.

## కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి వైఎస్ఆర్సిపి డిమాండ్

**నెల్లూరు, అక్టోబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రభుత్వం కరువు మండలాల ప్రకటనలో నెల్లూరు జిల్లాలోని అనేక మండలాలను పరిగణలోకి తీసుకోకుండా కరువు మండలాలను ప్రకటించడాన్ని నిరసిస్తూ, శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నెల్లూరురూరల్ ఇన్చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , గూడూరు నియోజకవర్గ సమన్వయ కర్త బూదూరు గురవయ్య అనుబంధ సంఘాల నాయకులు, రైతులతో కలిసి కలెక్టరేట్లో జిల్లా



కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించిన మాజీ



మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి.

## నెల్లూరు నగరం (16) 21వ డివిజన్‌లో 1000 గడపలు దాటిన జనసేన ప్రచారం.

**- ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడం, వారి అభిప్రాయాలను గౌరవించడం మా ప్రచారం ప్రధాన ఉద్దేశం.**
**అభివృద్ధిని కోరుకుంటున్న ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేస్తున్నారు.**
**రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో తమకు నచ్చిన అభ్యర్థులను ప్రజలు ఆలోచించి ఎన్నుకోవాలి**
**కిషోర్ గునుకుల విజయలక్ష్మి గునుకుల**
**జనసేన**

**నెల్లూరు: అక్టోబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలోని 21వ డివిజన్‌లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పార్టీ ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా ప్రతి గడపను ఆప్యాయంగా పలకరిస్తూ కొనసాగుతున్న ప్రచారం ఇప్పటికే వెయ్యికి పైగా గడపలను దాటింది.

జనసేన నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రచారంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు, యువత భవిష్యత్తు మరియు రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన వసతులు, పేద పిల్లలకు పార్కులుఆటస్థలాలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన, యువతకు వ్యాపార ప్రోత్సాహం, నగర సుందరీకరణకు కృషి చేస్తున్న పొంగూరు నారాయణ మన నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిగా ఉండటం మనకు ప్రత్యేక అవకాశం.

రాజధాని నిర్మాణంలోనూ కీలక అడుగులు వేస్తూ, నెల్లూరు నగర అభివృద్ధిసుందరీకరణలో ఆయన పాత్ర మరువలేనిది.

నెల్లూరు సిటీ 36 డివిజన్ల గెలుపుకై ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుదాం.



అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రదాని మోడీ జీ అందిస్తున్న సహకారం కూడా రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమని తెలిపారు.

ప్రచారంలో భాగంగా ప్రజలు పలు ప్రాంతాల్లో జనసేన నాయకులను ఆప్యాయంగా పలకరించి తమ సమస్యలను వివరించారు. స్థానికంగా అవసరమైన అభివృద్ధి పనులపై కూడా నాయకులు ప్రజలతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల, లక్ష్మీకుమారి, ప్రవల్లిక, విజయ, సుప్రియ, కృష్ణవేణి, శ్రీ లక్ష్మి, కల్పన,విశ్వ, కృష్ణమోహన్ రెడ్డి, శివకృష్ణ, రాఘవ, ప్రశాంత్ గౌడ్, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండి: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు, అక్టోబర్ 05: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు జేసి మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, మెప్మా పీడి కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్, ఐటిడిఎ పివో శ్రీనివాస్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, తదితరులు



ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కామినేని

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 5:**

గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ వరహాపట్నం గ్రామములో తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పిటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల పేర్లు:
కొవ్వాడలంక గ్రామస్థులు
ముంగర రాంబాబు కి రూ. 3,01,376/-
నరసాయిపాలెం గ్రామస్థులు
పటాకుల సురేష్ కి రూ. 1,09,660/-
మూలలంక గ్రామస్థులు
లంకా వెంకన్న కి రూ. 52,319/-



కోరుకొల్లు గ్రామస్థులు
కలిదిండి సూర్యనారాయణ రాజు కి రూ. 46,266/-
భైరవపట్నం గ్రామస్థులు
నెక్కంటి వరలక్ష్మి కి రు. 45,560/-
దొడ్డిపట్ల గ్రామస్థులు
బుసనబోయిన వరలక్ష్మి కి రూ. 41,870/-
పెద్దలంక గ్రామస్థులు
తమ్ము నాగరాజు కి రూ. 37,878/-
చిగురుకోట గ్రామస్థులు
బత్తుల వెంకటేశ్వరమ్మ కి రూ. 37,378/-
వింజరం గ్రామస్థులు
బోడావుల వెంకటేశ్వరమ్మ కి రూ. 30,010/-
శింగరాయపాలెం గ్రామస్థులు
భట్రాజు కృష్ణారావు కి రూ. 30,000/-
కొండంగి గ్రామస్థులు
దున్న నాగరాజు కి రూ. 24,746/-
ములలంక గ్రామస్థులు
కడలి సత్యనారాయణ కి రూ. 24,746/-
పేరూరు గ్రామస్థులు
పెద్దిబోయిన రమేష్ బాబు కి రూ. 23,400/-
13 మంది లబ్ధిదారులకు గాను రూ. 8,05,209/- లు మంజూరైనవి.

## మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి



**కనిగిరి, అక్టోబర్ 5 (జన సముద్రం న్యూస్)**

కనిగిరి పట్టణంలోని ముస్లిం షాదీఖానాలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మందకృష్ణ మాదిగను డాక్టర్ షేక్ మహబూబ్ వలి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను అభినందిస్తూ ఆయన సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేస్తున్న కృషిని కొనియాడారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక, రాజకీయ అంశాలపై నాయకులు చర్చించారు. ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం, వివిధ వర్గాల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను నాయకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఒంటిమిట్ట సమస్యలు పరిష్కరించాలని సీఎం చంద్రబాబుకు వినతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 5:**

రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు హెలిపాడ్ వద్ద సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఒంటిమిట్ట మాజీ జడ్పీటీసీ అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న పలు సమస్యలను సీఎం కి దృష్టికి తీసుకెళ్లారు.

ముఖ్యంగా చర్చించిన అంశాలు:

- కుడుములూరు తదితర గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్య – RDO అనుమతి వచ్చిన 12.26 సెంట్ల భూమిలో త్వరగా పట్టాలు పంపిణీ చేయాలని వినతి.
- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు
- కుడములూరు రోడ్డు సమస్య మండలంలో రోడ్ల సమస్యలు
- తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు

ఒంటిమిట్ట సిద్ధవటం లో ఏడో విడతలో పేదలకు ఇచ్చిన భూ సమస్యలు

సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ముద్దుకృష్ణ రెడ్డి తెలిపారు.

## మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ 5/10/2026**

పుట్టపర్తి నియోజకవర్గంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ఆదివారం పరామర్శించారు కందుకూరుపల్లిలో సేలం శివమ్మ పార్థివదేహానికి నివాళి:

అమ్మడుగూరు మండలం కందుకూరుపల్లి గ్రామానికి చెందిన సేలం శివమ్మ గారు (మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి గారి అత్తగారు) అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న పల్లె రఘునాథ్ రెడ్డి గారు కందుకూరుపల్లి గ్రామానికి చేరుకుని, శివమ్మ గారి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**వంకపల్లిలో వనం లక్ష్మిరెడ్డి కుటుంబానికి పరామర్శ:**

అదేవిధంగా, తనకల్లు మండలం వంకపల్లి గ్రామానికి



చెందిన వనం లక్ష్మిరెడ్డి గారు అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాధిత సభ్యులను ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు.

ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, మృతి రాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ పరామర్శ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కృష్ణమూర్తి కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడుఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మండలంలో పర్యటన



**జనసముద్రం న్యూస్ 5/10/2026**

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మరియు ఎంపీ పార్ధసారథి స్థానిక కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమడ గూరు మండలంలో పనుల ప్రారంభోత్సవానికి పర్యటన కార్యక్రమంలో భాగంగారూ.13.52 కోట్లతో 67 పనులు ప్రారంభోత్సవాలు మండలంలో పర్యటన చేయనున్నారు

మండల వ్యాప్తంగా ఉన్న పది గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి

ఉదయం ఎనిమిది గంటలకే మండలానికి జెకె పల్లి గ్రామ పంచాయతీలో కందుకూరు పల్లికి చేరుకుంటారు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి రఘునాథరెడ్డి పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవాలకు వెంట నడిచి మన మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి డాక్టర్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటన విజయవంతం చేసి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని నాయకులు కార్యకర్తలు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డివిజ్ఞప్తి చేశారు మండలంలోసిసి రోడ్లు కావచ్చు ఆర్ ఎం బి బీటీ రోడ్లు కావచ్చు పశువుల షెడ్లు కావచ్చు వచ్చిన నిధులను వర్కులను ప్రారంభోత్సవం చేయడానికి వస్తున్నటువంటి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు పోరంభోత్సవం జరుగుతాయని ఆమడగూర్ మండల టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు తెలియజేశారు అమడగూరు మండల వ్యాప్తంగా

మొత్తం 67 ప్రారంభం కానున్న పనులకు సుమారు రూ.13.52 కోట్లతో అభివృద్ధి పనులకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు కూటమి ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక మండల నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు.

మండల టీడీపీ నాయకులుగోపాల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎం.వి.వి. ప్రసాద్
## భూ వివాదాలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం పకడ్బందీగా రీసర్వే: ఎం.వి.వి. ప్రసాద్

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 6**

అల్లూరి జిల్లా కొయ్యూరు,రావణా పల్లిగ్రామం లో భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా, రైతుల భూములకు స్పష్టమైన హద్దులు, పక్కా హక్కులు కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా రీసర్వే ప్రక్రియను చేపడుతోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ అన్నారు.పాడేరు నియోజకవర్గం, కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయతీ కేంద్రంలో రీసర్వే పూర్తయిన భూములకు సంబంధించి 23 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎం.వి.వి. ప్రసాద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సరిహద్దుల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం రీసర్వే



కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. రైతుల సమక్షంలో భూముల హద్దులను నిర్ధారించి, ఒకరి భూమి సరిహద్దులను మరొకరు మార్చే అవకాశం లేకుండా భూ రికార్డులను పారదర్శకంగానమోదు చేస్తున్నట్లు తెలిపారు. రీసర్వే ద్వారా భూముల సరిహద్దులు, ఇతర వివరాలు డిజిటల్ విధానంలో నమోదు కావడంతో ఎక్కడి నుంచైనా పరిశీలించుకునే అవకాశం రైతులకు కలుగుతుందని ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు. దీనివల్ల భూములపై రైతుల హక్కులకు మరింత భద్రత కలగడంతో పాటు, భవిష్యత్తులో భూ వివాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతుల భూములకు పక్కా హక్కులు, పారదర్శకమైన భూ రికార్డులు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని ఆయన అన్నారు. రీసర్వే పూర్తయిన అనంతరం రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందడం రైతులకు భూమిపై మరింత భరోసాను కల్పిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కాకూరి చంద్రరావుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూర్‌లో మాదిగ మాన్యాలపై ఆక్రమణలు ఆపాలి :- కొప్పాల రఘు
## ఆక్రమ లేఔట్లను రద్దు చేసి.. భూములను స్వాధీనం చేసుకోవాలి.

**నెల్లూరు, అక్టోబర్ 5: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఆత్మకూర్ ప్రాంతంలో మాదిగలకు సంబంధించిన మాదిగ మాన్యాల భూములపై జరుగుతున్న ఆక్రమణలను తక్షణమే అడ్డుకోవాలని రాజ,నా అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదిగల హక్కులకు సంబంధించిన భూముల్లో అనధికారికంగా చేపడుతున్న లేఔట్లను వెంటనే పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని రద్దు చేయాలని కోరారు.

మాదిగలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆక్రమణలకు గురైన మాదిగ మాన్యాలు భూములను ప్రభుత్వం గుర్తించి స్వాధీనం చేసుకుని, అర్హులైన మాదిగ కుటుంబాలకు తిరిగి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.. భూముల విషయంలో పేదలు, బలహీన వర్గాలకు అన్యాయం జరగకుండా రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కొప్పాల రఘు కోరారు. భూముల రికార్డులను పరిశీలించి, అక్రమ లేఔట్లకు అనుమతులు ఎలా వచ్చాయనే అంశంపైనా విచారణ జరపాలని అన్నారు.

కులాల వృత్తిపరంగా మాదికులకు కేటాయించబడి ఉన్న మాదిగ మాన్యాలు భూములపై ఆక్రమణలను




సహించేది లేదు. భూముల రక్షణ కోసం ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగలకు న్యాయం చేయాలని కొప్పాల రఘు స్పష్టం చేశారు. మాదిగలకు సంబంధించిన మాదిగ మాన్యాల భూములపై జరుగుతున్న ఆక్రమణలను తక్షణమే అడ్డుకోవాలని రాజ,నా అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదిగల హక్కులకు సంబంధించిన భూముల్లో అనధికారికంగా చేపడుతున్న లేఔట్లను వెంటనే పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని రద్దు చేయాలని కోరారు.

మాదిగలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆక్రమణలకు గురైన మాదిగ మాన్యాలు భూములను ప్రభుత్వం గుర్తించి స్వాధీనం చేసుకుని, అర్హులైన మాదిగ కుటుంబాలకు తిరిగి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.. భూముల విషయంలో పేదలు, బలహీన వర్గాలకు అన్యాయం జరగకుండా రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కొప్పాల రఘు కోరారు. భూముల రికార్డులను పరిశీలించి, అక్రమ లేఔట్లకు అనుమతులు ఎలా వచ్చాయనే అంశంపైనా విచారణ జరపాలని అన్నారు.

కులాల వృత్తిపరంగా మాదికులకు కేటాయించబడి ఉన్న మాదిగ మాన్యాలు భూములపై ఆక్రమణలను సహించేది లేదు. భూముల రక్షణ కోసం ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగలకు న్యాయం చేయాలని కొప్పాల రఘు స్పష్టం చేశారు.

## అల్లూరి జిల్లాలో రూ. 70.68 కోట్ల అంచనా వ్యయంతో 30 తారు రోడ్ల, 1 ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం:-జిల్లా కలెక్టర్ నిషాంతి. టి.

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 5**

అల్లూరిజిల్లా, పాడేరు,అరకు,డుంబ్రిగుడ మండలం, చాపరాయి లో ఏర్పాటు చేసిన 30 రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా

ప్రధాన మంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ్ మహా అభియాన్ (పి.యం.జన్.మన్) పథకం కింద అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో భాగంగా 75.64 కిలోమీటర్ల మేర నిర్మించిన 30 తారు రోడ్ల ప్రారంభోత్సవ వేడుకలో ఈరోజు అనగా (05.10.2026) ఘనంగా జరిగింది.

సోమవారం ఈ రోడ్ల ప్రారంభోత్సవాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, సబ్ కలెక్టర్ కె. సాహిత్, విజయనగరం జోన్, ఆర్ టి సి చైర్మన్ సియరి. దొన్నుదొర,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ప్రారంభించారు.

ప్రధాన మంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ్ మహా అభియాన్(పి.యం.జన్.మన్) పథకం క్రింద

జిల్లా లోని 6మండలంలో మొత్తం ప్రారంభించిన ఈ రోడ్లు 30 తారు రోడ్లు

రహదారి పొడవు 75.64 కి.మీ, అంచనా విలువ రూ. 7068.96 లక్షలు (రూ. 70.68 కోట్లు)

పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పిఐయూ , ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం ప్రారంభోత్సవ లో జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో అడవి తల్లి బాటలో భాగంగా

రూ. 75 కోట్లతో 30 రహదారులు, పిఎం-జన్మన్ పథకం కింద దాదాపు రూ. 75 కోట్ల వ్యయంతో, 75 కిలోమీటర్ల మేర నిర్మించిన 30 బిటి రహదారులను మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రారంభించడమైనదని, అరకు అసెంబ్లీ పరిధిలోని 5 మండలాల గిరిజన ప్రాంతాలకు ఈ రహదారుల వల్ల రవాణా సౌకర్యం







ఏర్పడిందని, జిల్లాలో రహదారుల పురో గతి, పిఎం-జన్మన్ మొదటి దశ కింద మంజూరైన 80 రోడ్లలో 30 పూర్తి కాగా, 16 రోడ్లు దాదాపు పూర్తి కావచ్చాయని, మరో 34 పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. అలాగే -2వ దశ కింద మంజూరైన 20 రోడ్లు, 11 బ్రిడ్జిలలో ఒక రోడ్డు పూర్తయిందని తెలిపారు.

పిఎమ్‌జిఎస్‌వై (PMGSY) కింద రూ. 91 కోట్ల అంచనాతో 35 రోడ్డు పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని, APR RSP గ్రాంట్ కింద రూ. 13.17 కోట్లతో 6 రోడ్డు పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని వివరించారు.

ఇప్పుడు ప్రారంభిచుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను మారుమూల ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉపయోగపడుతుందని,

ఈ నూతన హెల్త్ & వెల్నెస్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందులు, తల్లి-బిడ్డ ఆరోగ్య సంరక్షణ సేవలు ఉచితంగా అందుతాయని తెలిపారు.

రహదారి సౌకర్యాల వల్ల విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, నిత్యావసర సేవలు గిరిజన ప్రాంతాలకు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం జోన్ ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ సియారి.దున్నదొర మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఈ రోడ్లు వల్ల మన సొంత ఊరు కళ నెరవేరిందని,ఈ నియోజకవర్గంలో అడవి తల్లి బాట కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ముఖ్య మంత్రి చొరవతో ఇప్పటి వరకు మంజూరు అయిన పనులు పూర్తి చేసుకొని ఈరోజు జిల్లా కలెక్టర్‌చేతులమీదుగా ప్రారంభించుకున్నామన్నారు. అలాగే జనసేన నాయకులు చిరంజీవి, బిజెపి నాయకులు, జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు వి. దేవదాస్, కోసంగి గ్రామస్తులు, పెదపాడు పంచాయతీ చెందిన గ్రామస్తులు భీమరాజ్, వంతల వెంకట్రావు, రామానాయుడు ఈ రోడ్ల వల్ల మాకు ఎంతో ఉపయోగంగా ఉందని గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, గెడ్డ దాటి మెయిన్ రోడ్డుకు రావాలంటే చాలా ఇబ్బందులు పడే వాళ్ళని, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తేవాలంటే కూడా వర్షాకాలం ఇబ్బందులు పడే వాళ్ళమని, ఈ రోడ్ల ఎంతగానో ఉపయోగకరంగా ఉందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి ఉప ముఖ్యమంత్రి వారికి మా గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మ, సబ్ కలెక్టర్ కె సాహిత్, ఐటిడిఏ ఏపీవో (పివిటిజి )ఏం.వెంకటేశ్వరరావు, పి ఐ యు ఈ ఈ రామకృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ నాగేశ్వరరావు, ఎస్ఎంఐ ఈ ఈ ఏం. రాజేంద్ర కుమార్, పిఆర్ ఈఈ పాడల్, డిఈ అరకు కళ్యాణ్, డిఈ పెదబయలు, డిఈ జనార్ధన్,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మూడు గ్రామంలో కోసంగి పెదపాడు చంపపుట్టి గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడాకారుడికి ఆర్థిక సాయం




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 05**

మాచర్ల పట్టణానికి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి గుడిపాల లీలాకృష్ణకు మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందించింది. ఇటీవల అమరావతిలో నిర్వహించిన అండర్-23 రాష్ట్రస్థాయి షటిల్ పోటీలకు లీలాకృష్ణ ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో సోమవారం ట్రస్ట్ నిర్వాహకుడు మండవ రవి ఆధ్వర్యంలో రూ.20 వేల విలువైన షటిల్ కిట్‌ను లీలాకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా మండవ రవి మాట్లాడుతూ.. లీలాకృష్ణ రాష్ట్రస్థాయిలో సత్తా చాటి, భవిష్యత్తులో దేశస్థాయి పోటీల్లో పాల్గొని మాచర్లకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా క్రీడాకారుల ప్రతిభకు ఆటంకం కలగకుండా అవసరమైన సహకారం అందిస్తామన్నారు. షటిల్ క్రీడలో మరింతగా సాధన చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని లీలాకృష్ణను అభినందించారు. కార్యక్రమంలో క్రాంతి కుమార్, సీత అంజి , వెంకటేశ్వర్ రెడ్డి , చిన్ని , నారాయణ , నవీన్, ముటుకూరు వెంకటేశ్వర్లు , రామకృష్ణ , కాటేపల్లి వేణుగోపాల్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం..!
## -పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే..!



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,వెల్దుర్తి మండలం, అక్టోబర్ 5:**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజల కళ్లల్లో ఆనందం చూసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని గుండ్లపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో పర్యటించి.., మీ భూమి మీ హక్కు పథకంలో భాగంగా భూములు రీ-సర్వే ద్వారా మంజూరైన రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. గుండ్లపాడు గ్రామంలో 1250, ఉప్పలపాడు గ్రామంలో 980 పట్టదారు పాసుపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వైసీపీ హయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతుల భూములను బ్యాంకులో తాకట్టుపెట్టేందుకు కుట్రలు చేశారని.., పట్టాదారుల పాసుపుస్తకాలు.., పొలం గెట్టు రాళ్లలపై జగన్ బొమ్మ వేసుకుని దోచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఎవరి భూమికి వారే వారసులు కావాలని మీ భూమి మీ హక్కు నినాదంతో రీ సర్వే విధానాన్ని మొదలుపెట్టి.., భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజల ఆస్తులను కాపాడుతోందని వివరించారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.., జగన్ రెడ్డి రద్దు చేసిన 33 రైతు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి పునరుద్దరించారని గుర్తు చేశారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులను అంత్యంత ప్రాధాన్య క్రమంలో తీసుకున్నామని జల్ జీవన్ మిషన్, వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణాలతో ఈ ప్రాంత రూపురేకలు మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎం.క్షమారాణి,డిప్యూటి తహాశీల్దార్ రాజశేఖర్ నాయక్, టీడీపీ నాయకులు సామినేని నరసయ్య, రాజబోయిన మధు, కుర్రి శివారెడ్డి, కళ్లం రామాంజిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, సాతులూరి కుమార్, నర్రా గుర్వారెడ్డి, తోట వీరాంజి, డొంగరి చిన నాగయ్య, సామీ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆర్ఎఫ్ ఆపత్కాలంలో శ్రీరామరక్ష లాంటిది..!
## -ఎమ్మెల్యే జూలకంటి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి, అక్టోబర్ 5 :**

ప్రజలకు కూటమి ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి ఆపత్కాలంలో శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 35 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నేడు చెన్నకేశవస్వామి ఆలయం లో జరుగనున్న వరుణయాగం, వరుణజపం




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, అక్టోబర్ 5;**

మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కొరకు వరుణదేవుని ఆశీస్సులు పొందే ఉద్దేశంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నేడు 6.10.2026 అనగా మంగళవారం ఉదయం 6గం.ల 54 నుండి.లకు వరణయాగం, వరుణజపం నిర్వహించటం జరుగుతుందని చెన్నకేశవస్వామి ఆలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు తెలియజేశారు. కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, తరింపగలరని ఆయన అన్నారు.

## పెదపారుపూడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట 20వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె




**జనసముద్రం న్యూస్ పామర్రు నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.05.**

పామర్రు నియోజకవర్గం, పెదపారుపూడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన సహాయ నిరాకరణ సమ్మె 20వ రోజుకు చేరుకుంది.గ్రామాల్లో వీఆర్ఏలు గత కొంతకాలంగా అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వీఆర్ఏలు కోరుతున్నారు. స్కేల్ జీఓ నంబర్ 13ను అమలు చేయడంతో పాటు, సీనియారిటీ మరియు ఇంటర్ విద్యార్హత ఆధారంగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

అర్హులైన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లుగా పదోన్నతులు కల్పించాలని, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని వారు కోరుతున్నారు.

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి మండల తహసీల్దార్ కార్యాలయానికి చెందిన వీఆర్ఏలు అందరూ పాల్గొన్నారు.

# బొర్రాపులుగుడలో "అడవి తల్లి బాట"కు కొత్త ఊపిరి!

### రూ.346 లక్షలతో 3.7 కి.మీ. రహదారి ప్రారంభం.. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 5:**

ఏళ్ల తరబడి రహదారి కోసం ఎదురుచూసిన బొర్రాపులుగుడ ప్రజల కల సాకారమైంది. బొర్రా పంచాయతీ పరిధిలోని టోకూరు నుంచి బొర్రాపులుగుడ వరకు నిర్మించిన 3.7 కిలోమీటర్ల "అడవి తల్లి బాట" రహదారి సోమవారం ఘనంగా ప్రారంభమైంది. రూ.346 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రహదారిని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి సమరెడ్డి దొన్ను అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ.. "గిరిజన గ్రామానికి రోడ్డు అంటే కేవలం రహదారి కాదు.. అభివృద్ధికి వేసే తొలి అడుగు" అని అన్నారు. టోకూరు నుంచి బొర్రాపులుగుడ వరకు రహదారి అందుబాటులోకి రావడంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, అత్యవసర సమయంలో వైద్య సేవలు పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో



మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని చిట్టం మురళి పేర్కొన్నారు. రహదారులతో పాటు తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు ప్రతి గిరిజన గ్రామానికి చేరేలా మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రోడ్డు వస్తే.. గ్రామం ముందుకు!

ఎన్నో ఏళ్లుగా రహదారి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బొర్రాపులుగుడ ప్రజలకు ఈ రహదారి అందుబాటులోకి రావడం పట్ల ఆనందం వ్యక్తమైంది. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థుల ప్రయాణం, వైద్య అత్యవసర సేవలకు ఈ రహదారి ఎంతో కీలకంగా మారనుంది. 3.7 కిలోమీటర్ల రహదారి..రూ.346లక్షలఅభివృద్ధి..

బొర్రాపులుగుడ ప్రజలఎన్నో ఏళ్ల ఎదురుచూపులకు ముగింపు అంటూ స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా వేడుక

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు అడ్డాల సోమరాజు, బొర్రా పంచాయతీ మాజీ సర్పంచ్ అప్పారావు, జనసేన మండల ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మంగళ, టీడీపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి టీ. ఆనంద్, కొండిబ మాజీ ఎంపీటీసీ నరాజీ దాయనిది, న్యాయవాది రాంబాబు తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. సమరెడ్డి దొన్ను అధ్యక్షతన, చిట్టం మురళి ముఖ్య అతిథిగా జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బొర్రాపులుగుడకు రహదారి వచ్చింది.. రాకపోకలకు ఊపిరి వచ్చింది.. అభివృద్ధికి కొత్త బాట పడింది. టోకూరు నుంచి బొర్రాపులుగుడ వరకు "అడవి తల్లి బాట" రహదారి అందుబాటులోకి రావడం బొర్రా పంచాయతీ అభివృద్ధిలో ఒక కీలక ముందడుగుగా కూటమి నాయకులు పేర్కొన్నారు.

## ఏ కొత్తపల్లి గ్రామంలో వర్షాల కోసంగంగమ్మ దేవికి ప్రత్యేకమైన పూజలు



**జనసముద్రం న్యూస్ 5/10/2026**

అమడగూరు మండలం ఏ కొత్తపల్లి గ్రామంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తమ రెడ్డి గ్రామస్తుల ప్రజలఆధ్వర్యంలో వర్షాల కోసం గంగమ్మ దేవికి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలతో ఏ కొత్తపల్లి గ్రామంలో వర్షాల కోసం పురుషోత్తం రెడ్డి గ్రామ దేవత గంగమ్మకు ఇంటికొక బింది చొప్పున గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని కుటుంబాలతో కలిసి గంగమ్మ తల్లికి ప్రతి ఇంటికి ఒక బిందెతో నీళ్ల తో అభిషేకాలు పూజా కార్యక్రమాలు ప్రజలు పూజా కార్యక్రమం కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పొట్ట పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ వర్షాలు పడక పంటలు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వాలు కూడా అండదండలు రైతాంగం పైన ఉండాలని రైతుకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ అన్నదాత సుఖీభవ పథకాలు ఎన్నో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇస్తున్నారు . ఇలాంటి కష్ట కాలంలో వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన పరిస్థితి కూటమి ప్రభుత్వంపై ఉన్నది కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రివర్గం నాయకత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ ఆమడగూర్ మండల రైతాంగాన్ని కాకుండా రాష్ట్ర రైతాంగాన్ని ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ రూపంలో రైతులను ఆదుకోవాలని అదేవిధంగా వర్షాధారణ కరువైన రాయలసీమ ప్రజలను వెంటనే ఆదుకోవాలని రాష్ట్ర ప్రజలు కోటపై ప్రభుత్వం పైన ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పాదయాత్రలో హామీ ఇచ్చిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రైతులకు సహాయ సహకారాలు అందించాలని వైయస్సార్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పొట్ట పురుషోత్తమ రెడ్డి ప్రజల మధ్యన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు దొనకొండ వెంకటరమణ మంజుల లక్ష్మన్న ఈడగుట్ట చౌడప్ప జెరుపిటి రామప్పమంజుల చౌడప్ప మంజుల లక్ష్మన్న వల్లి పి ఆదినారాయణ దొనకొండ రమణ ఇడిగుట్ట అంజ నప్ప అక్కులప్ప పగడాల శ్రీనివాస్ వెంకట శివ మారెప్ప వల్లి పి శ్రీనివాసులు మంజుల రామానుజులు వల్లి పివెంకటస్వామి శ్రీరాములు దేరంగుల కిష్టప్ప రామప్పమరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

## వయసు మరిచి రాష్ట్రం కోసం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు

**- సీఎం కష్టాన్ని గుర్తుపెట్టుకుని అధికారులు బాధ్యతతో పనిచేయాలి.**

**- ప్రజలకు సేవలు అందించే అధికారులు ఇబ్బంది పడకూడదనేశిథిలావస్థలోని ట్రెజరీ భవన ఆధునీకరణ..**

**- రూ.1.08 కోట్లతో ట్రెజరీ భవనాన్ని ప్రారంభించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

**నెల్లూరు, అక్టోబర్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సు ను మరిచి శ్రమిస్తున్నారని అందుకుతగ్గట్టుగా అధికారుల సైతం పనిచేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సోమవారం కోవూరు కేంద్రంలో రూ. 1.08 కోట్లతో నిర్మించిన నూతన ఉప ట్రెజరీ



కార్యాలయాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు.

గతంలో శిథిలావస్థకు చేరిన ఈ భవనం కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు మండలాలకు కేంద్రంగా సేవలందిస్తున్న నేపథ్యంలో వారికి నూతన భవనం అవసరాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 1.08 కోట్ల రూపాయలతో మంజూరు చేసి భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నూతన భవనం పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక లావాదేవీలు, ఉద్యోగుల శాలరీ అలవెన్సెస్,లీవ్ ఎన్కాష్మెంట్ వంటి సేవలను నిర్వహించనుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఈ ఆఫీస్ పరిధిలో సుమారు 150 మందిడిడిఓలుపనిచేస్తున్నారని,పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాల సంబంధిత అంశాలపై విధులు నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు ట్రెజరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి గాయకులు తుమ్మల హరినాథ్ కు ఘన సన్మానం

**లక్కిరెడ్డిపల్లి:జనసముద్రం న్యూస్ అక్టోబర్ 5**

నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, మార్కాపురం జిల్లాలకు చెందిన 250 మంది భజన గురువులకు రెండు రోజుల భజన గురువుల హిందూ ధార్మిక శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 1, 2 తేదీలలో జరిగింది. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగ పల్లెకు చెందిన అన్నమయ్య జిల్లా సహసంస్కృతి ప్రముఖ్, తాళం




భజనమాస్టర్ భజనగురువు ఆకాశవాణి గాయకులు రంగస్థల కళాకారులు తుమ్మల హరినాథ్ ని దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేసి మెమెంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించిన ఎస్ ఎస్




ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెద్దలు సాయిరాం ఈశ్వర్ రెడ్డి , వెంగళ్ రెడ్డి ,కొండారెడ్డి , శ్రీనివాసులు 7 జిల్లాల భజన గురువులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య..

**శెట్టూరు/కుందుర్పి అక్టోబర్ 05,జనసముద్రం న్యూస్**

అనుంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ప్రకాష్ తండ్రి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య సోమవారం అనుంపల్లి గ్రామానికి వెళ్లి ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు.

మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తలారి రంగయ్య, అనంతరం ప్రకాష్‌తో



పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

ప్రకాష్ కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తలారి రంగయ్య భరోసా ఇచ్చారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి వినతి పత్రం అందించిన పి.డి.ఎస్.యు

**జనసముద్రం న్యూస్ ,కైకలూరు నియోజకవర్గంప్రతినిధి :** పందు బాబు అక్టోబర్ 5 :మాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో ఏలూరు డివిజన్ డివై ఈవో ఎన్. రవీంద్ర భారతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ప్రభుత్వాన్ని బంధనల ప్రకారం సెలవు దినములలో క్లాసులు నిర్వహించకూడదు అని ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కైకలూరు పట్టణం లో ఉన్నటువంటి మ్యాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం టెన్త్ క్లాస్ విద్యార్థులకు యదేచ్ఛగా క్లాసులు నిర్వహించడమే కాకుండా వీకెండ్ టెస్ట్ ల



పేరుతో పరీక్షలు నిర్వహిస్తుందని ఈ విషయం తెలుసుకొని పాఠశాల ముందు కైకలూరు పీ.డీ.ఎస్.యు కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంనిర్వహించారని అయితే యాజమాన్యం మాత్రం మాకు స్థానిక ఎంఈఓ అనుమతిచ్చారని చెప్పిన నేపథ్యంలో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం గా ఎంఈఓ కి ఫోన్ చేయడం జరిగిందని అయితే ఎంఈఓఆయొక్కపాఠశాలలో క్లాసులు జరగకుండా అరికట్టడంలో విఫలమయ్యారని నాని తెలిపారు.

ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవడంలో స్థానిక ఎంఈఓ– 1 రామారావు గారు విఫలమయ్యారని ఆయన పైన కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నాని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ పైన విచారణ జరిపి ప్రభుత్వాన్నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని నాని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో పాఠశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం కూడా జరుగుతుందని నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు ఎమ్. మహేష్, ఇ. భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెగ్మెంట్ల వారీగా అవగాహన సదస్సు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 5**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం సరభన్న పాలెం సెగ్మెంట్ పరిధిలో ఎర్ర కొండమ్మ తల్లి ఆలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు.

**కోపరేటివ్ ఛైర్మన్ సుమర్ల సాంబశివ మాట్లాడుతూ** ముఖ్య ఉద్దేశం రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపి బిజెపి జనసేన ఎవరికి అభ్యర్థిగా నిలబెట్టిన కష్టపడి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఆయన వారు అన్నారు నియోజకవర్గం స్థాయిలో కూటమి నాయకుల తో కలిసి మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది అలాగే కొయ్యూరు మండలంలో మూడు పార్టీల కూటమి నాయకులతో కలిపి మండల స్థాయిలో సమావేశం నిర్వహించడం జరుగుతుంది.

ఈ సమావేశానికి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో మండల స్థాయిలో పంచాయతీలలో సిగ్మెంటల్ లో ఎవరైతే పోటీ చేసే ఆశావాహులు ఉన్నారో వాళ్లు ప్రతి ఒక్కరు కూడా ఒక అర్జీ పెట్టుకోవాలని కోరుచున్నాము

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాం రమదేవి. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి.ఖ. వర లక్ష్మి. పనశల ఇందిరా. వెలగల పాలెం సర్పంచ్ సత్యనారాయణ. మాజీ సర్పంచ్ దారకొండనారాయణమూర్తి. జంప వెంకటరమణ.యూనిట్ ఇంఛార్జి లు గాలిచిన్నారావు. లోతా సింహాచలం. సుంకరి బాలకృష్ణ.బంటు లక్ష్మయ్య. దేవత. క్రాంతి. నాలుగు పంచాయతీల నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# జాగృతి పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేసిన.. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందురెడ్డి

**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా, మాచర్ల,అక్టోబర్ 5 ;** స్వామి వివేకానందుని 164వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రామకృష్ణ మఠం రాజమండ్రి వారి సౌజన్యంతో శ్రీరామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించి, ఆ పోటీల్లోగెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు పల్నాడు జిల్లా దిశా కమిటీ మెంబర్, స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మరియు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థి దశనించే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించే ఉద్దేశంతో ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలోనూ వివేకానంద ఫర్ యూత్ అనే పుస్తకం ఆధారంగా జాగృతి పోటీలు నిర్వహించి



బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈరోజు అనగా 5. 10. 2026 సోమవారం మాచర్ల కస్తూరిబా గాంధీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాగృతి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కస్తూరిబా పాఠశాల హెడ్మాస్టర్ కవిత మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి కలిసి బహుమతులు పంపిణీ చేశారు .

**ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ..** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే దేశభక్తి ,క్రమశిక్షణ పెంపొందించుకుని నైతిక, ఆధ్యాత్మిక విలువలతో విద్యనభ్యసంచాలని కోరారు.

అంతేకాకుండా మహాత్ములు కలలు కన్న నవభారత నిర్మాణం జరగాలంటే అది విద్యార్థుల ద్వారానే సాధ్యమని, నేటి బాలలే రేపటి పౌరులని, మన దేశ భవిష్యత్తు మొత్తం కూడా ఈ విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, కాబట్టి మన జాతి సంపాద విద్యార్థులనీ,త్యాగము, సేవా దృక్పథంతో ఈ దేశాభివృద్ధికి నడుం బిగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. ప్రసన్నకుమారి, ఎల్ శివలింగమ్మ, బి. ఉదయ్ రాణి ,ఎస్ .నాగమణి, పి. రాజ్ మేరీ, సిహెచ్. లీల, బి. కరుణ, స్రవంతి, సుజాత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పల్నాడు తొలి జడ్పీ ఛైర్మన్ ఎవరు...?

**- జడ్పీ పీఠంపై 'రెడ్డి' ఫార్ములా.....? కుర్రి శివారెడ్డి పేరు చుట్టూ హాట్ హాట్ చర్చ....!**

**- అధిష్ఠానం ఆశీస్సులు.. లోకేశ్ తో సాన్నిహిత్యం..**

**- పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన నేతకే అవకాశం..?**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 5;**

నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా పరిషత్‌కు తొలి ఛైర్మన్ ఎవరన్న అంశం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. జడ్పీ పీఠం కోసం పలువురు నేతలు ఆశలు పెట్టుకున్నప్పటికీ.. రాజకీయ, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుంటున్న అధిష్ఠానం ఓ యువ నాయకుడి వైపు మొగ్గుచూపుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. అందులో భాగంగా కుర్రి శివారెడ్డి పేరు తెరపైకి రావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

**కష్టకాలంలో 'అండ'.. ఇప్పుడు పదవిపై కన్ను.....?**

మాచర్లలో తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి అండగా నిలిచిన నేతల్లో శివారెడ్డి ఒకరని ఆయన వర్గీయులు చెబుతున్నారు. పార్టీకి బలమైన పరిస్థితులు లేని సమయంలోనూ కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యక్రమాలను ముందుకు నడిపించడంలో కీలకంగా వ్యవహరించారని పేర్కొంటున్నారు. మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ కుర్రి పున్నారెడ్డి కుమారుడైన శివారెడ్డి.. యువ నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అనుచరులు చెబుతున్నారు.

**లోకేశ్ తో సాన్నిహిత్యం.. ప్లస్ పాయింట్....?**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో శివారెడ్డికి సాన్నిహిత్యం ఉండటం కూడా ఆయనకు కలిసొచ్చే అంశంగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నరసరావుపేట పర్యటన సందర్భంగా లోకేశ్ శివారెడ్డికి భవిష్యత్తులో కీలక బాధ్యతలు అప్పగించే విషయమై హామీ ఇచ్చినట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి.

అయితే దీనిపైఅధికారిక ధ్రువీకరణ లేకపోయినా.. పార్టీ వర్గాల్లో మాత్రం ఈ ప్రచారం ఆసక్తిని రేపుతోంది.

**ఏడు నియోజకవర్గాల చూపు.. పీఠం ఎవరిది...?**

నూతన పల్నాడు జిల్లా పరిషత్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రాజకీయ సమీకరణాలు జడ్పీ ఛైర్మన్ ఎంపికలో కీలకంగా మారనున్నాయి. అన్ని నియోజకవర్గాల నేతలను కలుపుకొని వెళ్లగలిగే నాయకత్వం, యువతకు ప్రాధాన్యం, పార్టీకి విధేయత వంటి అంశాలను అధిష్ఠానం పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం.

ఈ లెక్కల్లో శివారెడ్డి పేరు ముందువరుసలో ఉందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటం, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండటం ఆయనకు అదనపు బలంగా మారుతుందని అంటున్నారు.

**'రెడ్డి' కార్డుతో పల్నాడు రాజకీయాల్లో కొత్త సమీకరణమా...?**

పల్నాడు జిల్లాలో రెడ్డి సామాజిక వర్గాన్ని మరింత దగ్గర చేసుకునే వ్యూహంలో భాగంగా ఆ సామాజిక వర్గానికి జడ్పీ ఛైర్మన్ పీఠం ఇవ్వాలనే ఆలోచన అధిష్ఠానం వద్ద ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే



మాచర్లకు చెందిన శివారెడ్డికి అవకాశం దక్కుతుందా? అనే చర్చ మొదలైంది. ఒకవైపు సామాజిక సమీకరణాలు.. మరోవైపు పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన నేతలకు ప్రాధాన్యం.. ఇంకోవైపు యువ నాయకత్వానికి పెద్దపీట.. ఈ మూడు అంశాలు కలిసొస్తే శివారెడ్డి పేరు బలపడే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

**తొలి పీఠం.. తొలి అవకాశం.. ఎవరి వైపు....?**

నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా పరిషత్‌కు తొలి ఎంపిక కావడంతో ఈ జడ్పీ ఛైర్మన్ పదవిపై సహజంగానే రాజకీయ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. చివరి నిమిషంలో సమీకరణాలు మారే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం కుర్రి శివారెడ్డి పేరు మాత్రం జడ్పీ పీఠం చుట్టూ గట్టిగా వినిపిస్తున్న పేర్లలో ఒకటిగా మారింది.

**శివారెడ్డికే అధిష్ఠానం ఆశీస్సులా....?**

రెడ్డి సామాజిక వర్గానికి జడ్పీ పీఠమా?

లేక చివరి నిమిషంలో మరో పేరు తెరపైకి వస్తుందా? పల్నాడు రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్‌టాపిక్‌గా మారింది.

# కొమ్మికలో పీజీఆర్ఎస్‌కు 24 ఫిర్యాదులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది అక్టోబర్ 5**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 24 ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 14, గిరిజన సంక్షేమ శాఖకు 4, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 2, ఐసీడీఎస్‌కు 1, హౌసింగ్ శాఖకు 1, టవర్ సంబంధిత సమస్యపై 1, ఎస్‌ఎస్‌ఏకు 1 చొప్పున ఫిర్యాదులు అందాయి.కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ ప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.

సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను




పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పీజీఆర్ఎస్ ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడంతో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని అధికారులు తెలిపారు.

# ఆకలి తీర్చిన ఆప్యాయతకు అభినందన



సిబ్బంది బి.గాయత్రిని సత్కరిస్తున్న ఈవో త్రినాథరావు

**జనసముద్రం న్యూస్ / ఏలూరు జిల్లా/ అక్టోబర్ 5/ ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల నిత్యాన్నదాన భవనంలో మానవత్వం పరిమళించింది. రెండు చేతులు లేని దివ్యాంగ భక్తుడి ఆకలిని గమనించి, అన్నదాన సిబ్బంది బి. గాయత్రి ఆప్యాయంగా దగ్గరుండి స్వయంగా అన్నప్రసాదాన్ని తినిపించారు.ఆమె సేవా నిరతిని గుర్తించిన దేవస్థాన ఈవో వి. త్రినాథరావు సోమవారం అన్నదాన కార్యాలయంలో ఆమెను ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. తోటి మనుషుల పట్ల ఔదార్యాన్ని, నిస్వార్థ సేవాభావాన్ని చాటిన గాయత్రి అందరికీ ఆదర్శమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ వాసు , సూపర్నెంట్ డి వి ఎన్ రాజు తదితర అన్నదానం సిబ్బంది ఉన్నారు.

# 100 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ.






**జన సముద్రం న్యూస్ , అక్టోబర్ 5,పుల్లల చెరువు**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆర్ ఉమ్మడివరం గ్రామంలోని ఎంపీ యుపి పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు మండల వైసిపీ కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు భోజనం ప్లేట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోమకాల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన మౌలికవసతులను అందజేసేందుకు తన వంతుగా ఎల్లప్పుడూ సహకరిస్తానాన్నారు. పాఠశాల లో మధ్యాహ్న భోజనపథకంలో మెనూ పాటించి మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.

ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వైసిపీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి.వీరారెడ్డి,కుందూ రు. కోటిరెడ్డి, గంగవరపు. భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కామినేని





**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: పండు బాబు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అక్టోబర్ 5:**

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ ఛైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలం ముదినేపల్లిలో మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయం నందు అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులకు సన్మానం చేసారు.

ఈ సందర్భంగా కామినేని ముందుగా అందరికి అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయులను గౌరవించుకోవటం మన సంస్కృతిలో భాగం అని మన పురాణాల్లో కూడా గురువులకు ప్రధాన స్థానం ఉండేదని ప్రతి ఒక్క గొప్ప వ్యక్తి వెనకాల ఒక గురువు పాత్ర కచ్చితంగా ఉంటుందని అన్నారు. అందుకే గురువు కోసం ఒక శ్లోకం కూడ ఉందని గుర్తుచేసారు. కానీ నేటి సమాజంలో గురువుల పట్ల వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే చాలా బాధాకరంగా వుంటున్నాయని అన్నారు. కొంతమంది గురువులను గౌరవించటం మరిచి అవమానపరుస్తూ అవహేళన చేస్తూ కొన్ని చోట్ల గురువులపై దాడులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల డి ఎస్ సి వ్యవహారంలో వైస్సార్సీపీ తీరు సిగ్గుచేటు అని మండి పడ్డారు. వారి రాజకీయ లబ్ధి కోసం టీచర్లను అవనించటం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి కన్వినర్ కొత్తా నాగేంద్రకుమార్,ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



**కుందుర్పి అక్టోబర్ 5,జనసముద్రం న్యూస్ :**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో 520 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తక్షణం సాయం అందించాలని కోరుతు తహశీల్దార్ కార్యాలయం ను సోమవారం ముట్టడి చేశారు. దేశంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా చీఫ్ ఎన్నికల కమిషన్ జ్ఞానేష్ కృషి కుమార్ 13 కోట్ల 54 లక్షల ఓట్లు తొలగించి ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ ఆదివాసి ఓట్లు బిజెపికి ఓటు వేయరు అని బిజెపి కార్యాలయాల్లో ఓటర్ లిస్ట్ తయారుచేసి మరి ఓట్లను తొలగించడం జరిగింది ఎన్నికల కమిషన్కు ఉన్నటువంటి ప్రత్యేక అధికారాన్ని బిజెపి కాల రాయడం జరిగింది బెంగాల్ ఎన్నికల తర్వాత ఈవీఎంలను ధ్వంసం చేసింది బెంగాల్ ఎన్నికల్లో 90 లక్షల ఓట్లను తొలగించడం జరిగింది జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి అలాగే ఓట్ల తొలగింపు కు తగిన శిక్ష పడేలా చూడాలని భారతదేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇతర ఇతర పార్టీలు నిరసన తెలపడం జరుగుతుంది . ఈరోజు కుందుర్తి లో భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంపీటీసీ మాజీ శివలింగప్ప రవి శామ్యూల్ ప్రవీణ్ జి మారుతి మలయనూరు ఈరన్న లక్ష్మీపతి తిమ్మప్ప మంజునాథ్ హనుమంతరాయుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీల ద్రోహి జగన్ రెడ్డి..!



**- ఆనాడు ఊచకోత.. నేడు ఉనికికి మోకాలడ్డు..!**
**-ఎమ్మెల్యే జూలకంటి ధ్వజం**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 5:**
బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. కారంపూడి ఆర్ అండ్ బీ బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు బీసీలను ఊచకోత కోసి.., వారి ఆస్తులను లాక్కున్నారని ఆరోపించారు. అనాదిగా టీడీపీకి బీసీలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, అందుకే బీసీలంటే ఆయనకు అక్కసు అని విమర్శించారు. అధికారం కోల్పోయి 11 సీట్లకు పరిమితమై.., వారి ఓటమిలో బీసీలు కీలక పాత్ర పోషించారని కక్షసాధింపు చర్యల్లో భాగమే నేడు రిజర్వేషన్ కు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం బీసీలకు జనాభా దామాషా ప్రకారం 34 శాతం రిజర్వేషన్ ఇచ్చి.., జీవో జారీ చేస్తే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్ వేసి.., వైసీపీ అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనునిత్యం బీసీల సంక్షేమం కోసం ఆలోచిస్తారని.., అన్న ఎన్టీఆర్ టీడీపీని బీసీల పార్టీ అని ప్రకటించారని గుర్తు చేశారు. ఆనాడు ఎస్సీ వర్గీకరణకు సైతం చంద్రబాబు మద్దతు తెలిపారని చెప్పుకొచ్చారు. సంస్కరణలు.., సామాజిక విప్లవానికి నాంది పలికిన తెలుగుదేశం బీసీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని తేల్చిచెప్పారు. గొడ్డలి పార్టీని, కాక్రోచ్ పార్టీలను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తండ్రి శవంపై పుట్టుకొచ్చిన వైసీపీ.., బాబాయ్ గొడ్డలి వేటుతో అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. రప్పా రప్పా అంటూ రాష్ట్రాన్ని రక్తసిక్తం చేయాలని కుట్రపన్నుతున్న వైసీపీ మూకలను ఓటు అనే ఆయుధంతో స్థానిక ఎన్నికల్లో తరిమికొట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పంగులూరి అంజయ్య, మునిగోటి సత్యనారాయణ, బాలకృష్ణ, తండా మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/**
**అక్టోబర్ 5 /ద్వారకాతిరుమల**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి సోమవారం విజయవాడ వాస్తవ్యులు చేదెళ్ళ సాయి పూర్ణ చంద్రరావు కుటుంబ సభ్యులు రూ.1,00,000 విరాళాన్ని అన్నదానం కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం అధికారి దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## మాచర్ల క్రికెట్ టోర్నమెంట్ : రెండో మ్యాచ్ లో సత్తా చాటిన రాజేష్




**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతిని ధి,అక్టోబర్ 5 :**
సోమవారం మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్ లో క్రికెట్ అభిమానులకు కనువిందు చేసే పోరు జరిగింది. రెంటచింతల రాయల్స్ మరియు మాచర్ల ఓల్డ్ టౌన్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన ఈ మ్యాచ్ లో ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్టు తలపడ్డాయి. ఆట చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది.
ఈ మ్యాచ్ లో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న రాజేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బ్యాటింగ్ లోను, బౌలింగ్ లోను కీలక సమయంలో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.
అనంతరం నిర్వాహకులు రాజేష్ ను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో సత్కరించారు.

## రెంటచింతల లోని అంగన్వాడీ కేంద్రం
## - 6 లో జరిగిన అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల, అక్టోబర్ 5 :**
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం "అంగన్వాడీ ఉత్సవం" కార్యక్రమంను రెంటచింతల పట్టణంలోని ఆంతోని వారి కాలనీలోని అంగన్వాడి - 6 కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ మేడ బోయిన మల్లేశ్వరికి, ఈ కార్యక్రమానికి విచ్చేసిన రెంటచింతల మండల బీజేపీ అధ్యక్షులు బోయ నాగిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ సంఘం అధ్యక్షులు చెన్నకేశవులు పలువురు బీజేపి నాయకులు, అంగన్వాడీ సహాయకురాలు మల్లీశ్వరి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పి ని కలిసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రతినిధులు

**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 05**
ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రతినిధులు పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహల్లి ని సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టడంతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ భీమా నాయక్ తెలిపారు.మాచర్ల నియోజకవర్గంలో గిరిజన జనాభా ఎక్కువగా ఉందని చాలామంది చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులకు పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా శిక్షణలో తర్ఫీదు మరియు ఆర్మీ, సిఆర్పిఎఫ్, తదితర పోస్టులకు శిక్షణ మెటీరియల్ అందజేసి నిరుద్యోగులకు సహకరిస్తానని ఎస్పీ హామీ ఇచ్చినట్లు బీమా నాయక్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు వాంకడావత రవి నాయక్, జిల్లా జాయింట్ సెక్రెటరీ మూడవత్ కోటియా నాయక్, రమావత్ రాజ్ కుమార్ నాయక్, వడిత్యశరత్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు



## చింతలపూడి పట్టణ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ముత్యాల శ్రీనివాస్ (చిన్ని) ఏకగ్రీవ ఎన్నిక



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి05**
చింతలపూడి పట్టణ కాపు సంఘం సమావేశం పట్టణ గౌరవ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని) గారి ఇంటి వద్ద చింతలపూడి నియోజకవర్గ కాపు నాయకులు బొడ్డు వెంకటేశ్వరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో చింతలపూడి పట్టణ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అందరి ఏక తీర్మానంతో చింతలపూడి పట్టణానికి చెందిన కాపు నాయకుడు ముత్యాల శ్రీనివాస్ (చిన్ని) గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపులందరూ కలిసిమెలిసి ఉంటూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కాపులు అందరూ కూడా ప్రతి ఒక్కరికి సాయం చేసే మనస్తత్వం కలిగి ప్రతి పార్టీలోఉండి ఆ పార్టీలను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు ఎవరు ఏ పార్టీలో ఉన్నా కులానికి వచ్చేసరికి ప్రతి ఒక్కరూ పార్టీలను పక్కనపెట్టి ఒకరికొకరు సాయం చేసుకోవాలని మన కులాన్ని ముందుకు తీసుకువెళ్తూ పక్క కులాలని గౌరవిస్తూ ఉండాలని అందరి సహకారంతో ముందుకు సాగాలని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో చింతలపూడి మండల అధ్యక్షులు కోల వెంకన్న చింతలపూడి కాపు సంఘ గౌరవ సలహాదారులు కొత్త పూడి శేషగిరిరావు గౌరవ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని) మాజీ అధ్యక్షులుగంధంచంటి,మంచనపల్లిరాఘవేంద్రరావు , ట్రెజరర్ తోట పూర్ణ, కృష్ణమోహన్ కోట శ్రీను, బొల్లంశంకర్, కురిసెట్టి శీను కాపు నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడండి
## విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు మాజీ సర్పంచ్ భీమేశ్వరరావు వినతి

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/**
**అక్టోబర్ 5/ద్వారకాతిరుమల**
ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకూ పడిపోతున్న విద్యార్థుల సంఖ్యను కాపాడుకోవడానికి ప్రభుత్వం కఠిన నిబంధనలు తీసుకురావాలని రామన్నగూడెం మాజీ సర్పంచ్ పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆయన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ సందర్భంగా ఆయన వివరించారు. 2002లో తన హయాంలో ఏర్పాటైన రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్‌లో ఒకప్పుడు 200 మంది విద్యార్థులు ఉండేవారమని, ప్రస్తుతం ఆ సంఖ్య 70కి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2027-28 నాటికి విద్యార్థుల సంఖ్య 50కి దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను గాలికొదిలి వ్యవహరిస్తున్నాయని భీమేశ్వరరావు ఆరోపించారు. నిబంధనల ప్రకారం ప్రైవేట్ బస్సులు లేదా వాహనాలు 3 కి.మీ. పరిధిని దాటి వెళ్లకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, సుదూర ప్రాంతాల నుంచి అంటే ఏకంగా 10 కి.మీ. దూరం నుంచి కూడా బస్సులను నడుపుతూ గ్రామీణ విద్యార్థులను తరలించుకుపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వ బడుల మనుగడను దెబ్బతీస్తున్న ఈ అనారోగ్యకరమైన పోటీకి కళ్లెం వేయాలని కోరారు. 'తల్లికి వందనం' పథకం లబ్ధి పొందాలంటే స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' తప్పనిసరి చేస్తూ ప్రత్యేక జీవో విడుదల చేయాలని మంత్రి నారా లోకేష్‌ను ఆయన కోరారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థుల వలసలను కొంతవరకు అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు.



మాజీ సర్పంచ్ పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు

## పల్లె పండగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయ్

**- గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం**
**- భీమవరం మండలం దొంగపిండి, కొత్తపూసల మర్రు, గుట్లపాటు, గొల్లవాని తిప్ప, అనాకోడేరు, ఎల్ ఎన్వీ పురం గ్రామంలో పలు సీసీ రోడ్డుకు శంకుస్థాపన, పలు సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**





**భీమవరం అక్టోబర్ 05 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా సోమవారం భీమవరం మండలం దొంగపిండి, కొత్తపూసల మర్రు, గుట్లపాటు, గొల్లవాని తిప్ప, అనాకోడేరు, ఎల్ ఎన్వీ పురం గ్రామంలో పలు సీసీ రోడ్డుకు శంకుస్థాపన, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. దొంగపిండి గ్రామంలో జీఎస్ బి రోడ్డుకు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, కొత్తపూసల మర్రు గ్రామంలో జీఎస్ బి రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 1.0,2.0, నాబార్డ్ లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్ల ప్రారంభోత్సవం, గూట్లపాడు గ్రామంలో జీఎస్ బి రోడ్డు, సీసీ రోడ్ల శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, గొల్లవాని తిప్ప గ్రామంలో జీఎస్ బి రోడ్లు, సీసీ రోడ్డ శంకుస్థాపన, అనాకోడేరు గ్రామంలో సీసీ రోడ్డ శంకుస్థాపన, ఎల్ ఎన్ వి పురం గ్రామంలో సీసీ రోడ్లు, జీఎస్ బి రోడ్డ శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. గత రెండేళ్లలో 'పల్లె పండుగ 1.0', 'పల్లె పండుగ 2.0' కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భీమవరం నియోజక వర్గంలో అన్ని గ్రామాలు పల్లె పండగ తో అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఏడాదిలో ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**కారంపూడి, అక్టోబర్ 5:**
మాచర్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగు జలాలను అందించే లక్ష్యంగా జల్జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని పేటసన్నెగండ్ల అడ్డరోడ్డు వద్ద పల్నాడు వాటర్ గ్రిడ్ పైపు లైన్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రూ. 850 కోట్ల రూపాయలతో అన్నీ గ్రామంలో ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగు జలాలను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో వేలకోట్ల నిధులు అందించి, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వెనుకబడిన మాచర్ల నియోజకవర్గం ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. సాగు,తాగునీరు ప్రాజెక్టుల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలో వరికెశెల ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పంగులూరి అంజయ్య,పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మునుగోటి సత్యం, గోళ్ల సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram